# వాణి

సంపుటి 47 సంచిక 126 మార్చి 2020

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



శ్రీ గురుభ్యోనమః

# విషయ సూచిక


**సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి**.........................................................1

సెక్రెటరీ రిపోర్ట్ – **వాణి మోటమఱ్ఱి** .........................................................2


## శీర్షికలు


శ్రీమద్భగవద్గీత - పెయ్యేటి రంగారావు.........................................................4

పంచాగం ప్రాముఖ్యత - నేతి రామకృష్ణ .........................................................6

శార్వరి నామ సంవత్సర శుభాకాంక్షలు - విజయ చావలి.........................................................10

సర్వశాస్త్ర సమన్వయ శిరోమణి శ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారు - విజయ గొల్లపూడి.........................................................11

అమ్మ ఫోటో-పొత్తూరి విజయలక్ష్మి.........................................................17

ఆనాటి జ్ఞాపకాలు - చాందిని బల్లా .........................................................21

అరుదైన వ్యక్తులు - మధు బైరెడ్డి.........................................................24

కవిత్వంలో హాస్యం -వంగూరి చిట్టెన్ రాజు .........................................................27

యుగాది – పెయ్యేటి శ్రీదేవి.........................................................34

సంగీత నాదామృతం - పద్మ మల్లెల .........................................................47

పాట నేర్చుకుందామా, పాడుకుందామా.........................................................51

బాలవాహిని.........................................................53

వినదగునెవ్వరు చెప్పిన - పెయ్యేటి రంగారావు.........................................................57

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

తెలుగువారందరికి శుభాభివందనాలతో మార్చి నెల వాహిని మాసపత్రిక ఆసక్తికరమైన వ్యాసాలు, కథలు, శీర్షికలతో మీకు అందిస్తున్నాము. తెలుగువారి ముఖ్యమైన పండుగ ఉగాది ఈ నెల 25 వ తేదీన శార్వరి నామ సంవత్సరంలోకి అడుగిడుతున్నాము. నేను వాహిని సంపాదకత్వం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఈ నేపథ్యంలో తెలుగువారందరితో చక్కని అనుబంధం ఆత్మీయత, ఎక్కడ ఉన్నా మనమందరము తెలుగువారమే అనే స్ఫూర్తి.

ఆధ్యాత్మిక గురువులు శ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారి ప్రవచన వీచికలు ఈసారి ఆస్ట్రేలియా లో ఆరు రాష్ట్రాలలో అందరినీ ప్రభావితంచేసి ఆధ్యాత్మికంగా అభివృద్ధిపథంలో నడిపిస్తున్నాయి. మన సిడ్నీ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సామవేదం షణ్ముఖశర్మగారి ప్రవచనాలు, వనితామండలి వేడుకలు ఇంకా వాహిని రెండవ తెలుగు సాహితీ సదస్సు కార్యక్రమాలు జరుగనున్నవి. తెలుగువారంతా అన్ని కార్యక్రమాలకు హాజరై జయప్రదం చేయగలరని భావిస్తున్నాము. మన వాహిని క్విజ్ శీర్షిక ద్వారా $25 గిఫ్ట్ కూపన్ జస్ట్ కేక్స్ వారు విజేతకు బహుమతిగా అందచేయనున్నారు. స్థానిక తెలుగువారు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని ఆశిస్తున్నాము.

మానవుని మేధాశక్తి అపారం. మెదడుకు మేత పెడుతూ, ఉపయోగించుకున్న కొద్దీ మరింత పదునుగా తయారవుతుంది. స్పాంజ్ మీద నీరు పోస్తున్నకొద్దీ పీల్చుకుంటున్నరీతిగానే, మెదడు కూడా ఎన్నో విషయాలను నిక్షిప్తం చేసుకోగలదు. సవాళ్ళు ఎదురైనప్పుడు, క్షణం వృధా కాకుండా పనులు చక్కబెట్టినపుడు మెదడులోని శక్తి అపారంగా వెలుగులోకి వస్తుంది.

మన వాహిని ప్రకటనదారులకు, పాఠకులకు, మిత్రులకు, బంధువులకు, రచయితలకు, స్వచ్ఛంద కార్యకర్తలకు, సిడ్నీ తెలుగు అసోసియేషన్ బృంద సభ్యులకు అందరికీ శ్రీ శార్వరి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్ష లతో ఆనందం ప్రతి ఇంట వెల్లివిరియాలని కోరుకుంటూ....................


**మీ శ్రేయోభిలాషి**
**విజయ గొల్లపూడి**
**0438293687**
**vahini@sydneytelugu.org**

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్: శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: వాణి మోటమర్రి
0418 184 111


ట్రెసరర్:మూర్తి ఓలేటి
0402 137 475



కమిటీ మెంబర్: వీర్రాజు గున్నం
0431 714 501


కమిటీ మెంబర్: మోహన్ కుమార్ పరస్సు 0419 219 526


కమిటీ మెంబర్: హరిబాబు కొల్లూరి
0425 291 032

## సబ్ కమిటీలు



వాణి కన్వీనర్ : శారద మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ పెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546



సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్



శ్రీని పిల్లమర్రి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు పెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear STA Members and friends,
Welcome to March Issue of Vahini and Secretary Report. This month is packed with lots of social and community activities. Probably, this is the first time ever STA is organising and be part of so many activities in the same month.
It is now our turn to welcome Brhmasri Samavedam Shanmukhasarma garu to Sydney platform with due respect. You can view the entire weeklong pravachanam program starting from 4th Mar to 10th Mar'20 in the flyer.
While 8th March is International Women's Day and 9th or 10th March is Holi, keeping in view various social activities happening in Sydney around us, STA Vanitha Mandali decided to celebrate the combined event on Sunday, the 22nd March'20 at West Epping Community Centre - Warm Up with Zumba, Relax with Yoga & Breathing Exercises, Watch Cooking Demos & taste the food, participate in Garland making, Enjoy Homemade Lunch, finish it off with Holi Celebrations.
STA Vahini team is conducting their 2nd Annual event "Sahithi Sadassu" on Sunday, the 29th March and please provide your RSVP by 15th March for planning purposes.
All the program Organisers and number of Volunteers have invested lots of their valuable time and planned great programs to give a pleasant experience to all the attendees. Do give them your support and encouragement where possible. `
Let's welcome the following new Life Members into our STA family:

- Dr. Muralikrishnan Thiruvengadam
- Mrs. Saritha Thothala Chandresaker
- Mrs. Venkata Phani Sireesha Madhuri Mudunuri
- Mr. Ramakrishan Jalluri

Upcoming Events:

- 4th Mar-10th Mar 2020 – Brahmasri Samavedam Shanmukhasarma gari Pravachanams (see flyer in the following pages)
- 10.30am to 2.30pm, Sunday, 22 Mar 2020 – Women's Day and Holi Celebrations – coordinated by STA Vanitha Mandali (see flyer in the following pages)
- 11.30am to 3.30pm, Sunday, 29 Mar 2020 – Sahithi Sadassu organized by STA Vahini Team (see flyer in the following pages)
- 3pm to 9pm, Sunday, 17 May 2020 – STA Sarvari Ugadi 2020, Sangetha Vibhavari Event (see flyer in the following pages)

STA Executive Committee wishes you all "Happy Holi" and to all the lovely Women out there, "Happy Women's Day". మీ అందరికీ శార్వరి నామ ఉగాది శుభాకాంక్షలు.

Best Regards,
Vani Saradhi Motamarri
Secretary, Sydney Telugu Association

❖❖❖❖❖`

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India


❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖



అధ ప్రథమోధ్యాయః = అర్జున విషాదయోగః  (మొదటి అధ్యాయము - అర్జున విషాదయోగము)

13,14.

తతః శంఖాశ్చ భేర్యశ్చ పణవానకగోముఖాః |

సహసైవాభ్యహన్యంత స శబ్దస్తుములోఽభవత్  || 13 ||

తతః శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యందనే స్థితౌ |

మాధవః పాండవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః  ||14 ||

తతః = భీష్మునిచే సింహనాదము, శంఖధ్వని చేయబడిన పిమ్మట

శంఖాశ్చ = శంఖములు

భేర్యశ్చ = భేరులు

పణవానకగోముఖాః = పణవములు, ఆనకములు, గోముఖములు అనబడు వాద్యవిశేషములు,

సహసైవ = శీఘ్రముగ

అభ్యహన్యన్త = మ్రోగింపబడెను

సః = అట్టి వాద్యవిశేషముల నుండి బుట్టిన

శబ్దః = శబ్దము

తుములః = సంకులమై (అనగా పాండవసైన్యమునకు భయము కలుగజేయునదై)

అభవత్ = అయ్యెను.  || 13 ||

తతః = దుర్యోధనుని సైన్యమున అట్టి గొప్ప శబ్దము వెలువడిన పిమ్మట

మాధవః = శ్రీకృష్ణపరమాత్మయు,

పాండవః = అర్జునుడును

శ్వేతైః = తెల్లనైన

హయైః = గుర్రములచే

యుక్తే = కూడిన

మహతి = గొప్ప

స్యందనే = రథమునందు

స్థితౌ = ఉన్నవారై

దివ్యౌ = దివ్యములగు

శంఖౌ = శంఖములను

ప్రదధ్మతుః = పూరించిరి. || 14 ||

దుర్యోధనుడి అభిప్రాయాన్ని తెలుసుకొని, దుర్యోధనుడికి కలిగిన భయాన్ని తొలగించి, సంతోషం కలిగించడానికి భీష్ముడు చేసిన సింహనాదాన్ని, శంఖధ్వనిని విని కౌరవుల పక్షాన వున్న రాజులు శత్రువులకు భయం కలిగించేలా భేరులు మొదలైన అనేక వాద్యాలను మోగించారు. వాటినుంచి శత్రువుల గుండెల్లో దడ పుట్టేటంత మహాశబ్దాలు వెలువడ్డాయి. కాని పాండవులు ఏ మాత్రం చలించలేదు. వారి ధైర్యం కించిత్తు కూడా సడలలేదు. ఎప్పుడైతే కౌరవసేన రణభేరి మోగించిందో, అప్పుడు నరనారాయణులు అతి బలపరాక్రమములు కలిగిన తెల్లని గుర్రాలను పూన్చిన రథంలో కూర్చుని తమ తమ దివ్యమైన శంఖాలను పూరించారు. కృష్ణార్జునులు అధిరోహించిన రథం పేరు అగ్నిదత్తం. ఇక్కడ సంజయుడు 'మాధవః' అని, పాండవః' అని అన్నాడు. మాధవుడంటే లక్ష్మీదేవికి భర్త. ఆ విధంగా రాజ్యలక్ష్మి మాధవుని వైపునకే వెళ్తుందని సూచించినట్లయింది. అలాగే పాండవః అని అనడం ద్వారా ఈ రాజ్యం పాండురాజుది. ఇప్పుడు ఆయన పుత్రులైన పాండవులకే ఈ రాజ్యం చెందబోతోంది అని జరగబోయేదానిని చెప్పినట్లయింది.
శ్రీకృష్ణుడు, పాండవులు పూరించిన శంఖాల పేర్లను చెప్పడం వలన, పాండవులకు ప్రసిద్ధములైన శంఖాలున్నాయి. కాని కౌరవులకు లేవు అని చెప్పడం సంజయుని ఉద్దేశ్యం. అలాగే హృషీకేశః అని వాడడం వలన, సర్వేంద్రియ ప్రేరకుడగు పరమాత్మ పాండవులకు సహాయకారిగా వున్నాడు అని చెప్పడం ఆయన ఉద్దేశ్యం.

ఈ విధంగా భగవద్గీత లోని శ్లోకాలలోని ప్రతి పదాలను జాగ్రత్తగా అధ్యయనం చేస్తే, అందులోని ఏ పదమూ యాదృచ్ఛికంగా వాడబడలేదని, ప్రతి పదమూ ఎంతో ఆలోచనతో వాడబడిందని అర్థం అవుతుంది.

గీతలో శ్రీకృష్ణపరమాత్మ రంగం మీదకి ఇక్కడే ప్రవేశించాడు. తెల్లని గుర్రాలతో కూడిన అత్యద్భుతమైన దివ్యరథాన్ని అధిరోహించి నరనారాయణులు కృష్ణార్జునులుగా ప్రత్యక్షమైనారు. తెలుపు సత్త్వగుణాన్ని సూచిస్తుంది. ధర్మానికి ప్రతీకగా నిలుస్తుంది. అందువలన విజయం పాండవులకే దక్కుబోతోందని అర్థమవుతోంది.

పూర్వం ఈ దివ్యరథాన్ని, గాండీవాన్ని అర్జునునికి ఖాండవ దహనానికి మెచ్చి అగ్నిదేవుడు ప్రసాదించాడు. అందువల్ల అవి మహాశక్తివంతమైనవి. ఇక ఆ తెల్లని గుర్రాలు గంధర్వరాజైన చిత్రరథుడు ఇచ్చిన నూరు గుర్రాలలోనివి. అవి భూమ్యాకాశాలలో ఎక్కడైనా సంచరించ గల మహత్తుని కలిగివున్నవి.

ఇక అంతరార్థానికి వస్తే ఆ నాలుగు తెల్లగుర్రాలు నాలుగు వేదాలు. కృష్ణార్జునులు పరమాత్మ, జీవాత్మలు.

కౌరవుల తరఫున భీష్ముడు ముందుగా శంఖాన్ని పూరించాడు. అంటే కౌరవసైన్యంలో భీష్ముడు ప్రధానమైన వాడు. అలాగే పాండవపక్షాన ప్రధానుడై నిలచిన వాడు శ్రీకృష్ణుడు కాబట్టి ముందుగా ఆయనే పాంచజన్యాన్ని పూరించాడు.

**ఓం నమో భగవతే వాసుదేవాయ!**

❖❖❖❖❖

# పంచాగం ప్రాముఖ్యత

శ్రీ నేతి రామకృష్ణ, సిడ్నీ

మన తెలుగువారి క్రొత్త సంవత్సరం ఉగాది సందర్భంగా పంచాగం గురించి తెలుసుకుందాం. పంచాగం అనగా తిథి, వార, నక్షత్ర, యోగ కరణాలనే ఐదు అంగాలతో కూడినది. ఈ పంచాంగం కాలగణనంలో చాంద్ర, సౌర, బార్హస్పత్యమానములు ప్రసిద్ధి చెందిఉన్నవి.

చాంద్రమానం చంద్రుని గమనంపై ఆధారపడినది. ఈ మానాన్ని వాడే సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమినుంచి మొదలవుతుంది. సౌరమానంలో సవత్సరం మేషసంక్రమణం నుంచి మొదలవుతుంది. అక్కడనుంచి మేషమాసం, వృషభమాసం మొదలైన 12 నెలలు 12 రాశులలో రవి ప్రవేశించిన రోజునుంచి మొదలవుతాయి. ఇక బార్హస్పత్యమాసం ఉత్తరాదిరాష్ట్రాల్లో వాడతారు. ఇది బృహస్పతి గమనం మీద ఆధారపడి ఉంటుంది. చంద్రమానం ప్రారంభం రెండు రకాలుగా ఉంది.

దాక్షిణాత్యులు వాడే అమావాస్యాంత మాసం, ఉత్తరాదివారు వాడే పౌర్ణమాస్యాంత మాసం. ఉదాహరణకి చైత్రమాసం ఆరంభం, ఫాల్గుణ బహుళ అమావాస్య తరువాత దినం చైత్ర శుద్ధ పాడ్యమినాడు మొదలవుతుంది. పౌర్ణమాస్యాంత మాసాలు వాడే ఉత్తరాది వారికి చైత్రమాస ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి మరుసటి రోజు పాడ్యమినాడు మొదలవుతుంది. అనగా ఉత్తరాది వారికి పౌర్ణమాస్యాంత మాసం ఒక పక్షం వెనుకబడి ఉంటుంది.

పూర్వం సూర్యుని నాడి ఆధారంగా (Sun dial) కాలగణనం ఆయా ప్రంతాలకి పరిమితమై ఉండేది.

రోజులోని కాలాన్ని ఘడియలు, విఘడియలు, లిప్తలు, విలిప్తలుగా విభజించి పాత పంచాంగాలు వ్రాసేవారు. కాలక్రమేణా వాటి స్థానంలో గంటలు, నిమిషాలు, సెకన్లు వాడుకలోకి వచ్చాయి. దీన్నే గంటల పంచాంగం అని పిలిచేవారు. పాతకాలమాసంలో రోజుకి 60 ఘడియలు, ఒక ఘడియకు 60 విఘడియలు తీసుకునేవారు.

పంచాంగ గణనంలో ప్రాచీనమైన సూర్యసిద్ధాంతం ఆధార గణితం, నవీన దృక్సిద్ధాంత ఆధారిత గణితం ప్రచారంలో ఉన్నాయి.

ప్రపంచంలో ఉండే దేశాలన్నీ కొన్ని మండలాలక్రింద విభజించారు. భారతదేశంలో 82°.30 E రేఖాంశంలో ఉండే ప్రాంతీయకాలాన్ని India Time zone గా నిర్ణయించారు.ఆస్ట్రేలియా చాలా పెద్ద దేశం కావటంవలన మూడు ప్రధాన ప్రాంతాలక్రింద విభజించారు. 152°E అక్షాంశ రేఖ మీద ఉండే ప్రాంతీయ కాలాన్ని AEST గా నిర్ణయించారు. ఈ ప్రాతంలోనే ముఖ్యమైన సిడ్నీ, బ్రిస్బేన్, మెల్బోర్న్ మరియు కాన్ బెర్రా నగరాలున్నాయి.

భూమధ్య రేఖకు దూరంగా ఉండే నగరాలలో వేసవిలో దినప్రమాణం ఎక్కువగా ఉంటుంది. అందుచేత ఆరు నెలలు గడియలున్న ఒక గంట ముందుకు గడియారాన్ని తిప్పి AEDT గా వ్యవహరిస్తున్నారు.

తూర్పు దిక్భాగం మీద ఉదయించే రాశిని లగ్నం అని అంటారు. భూమి తన చుట్టూ తాని తిరగడం వలన సూర్యోదయం, సూర్యాస్తమయం, లగ్న ఉదయం, అస్తమయం, సూర్యుని చుట్టు తిరగడంవలన సంవత్సరాలు, ఋతువులు మొదలైనవి వస్తాయని అందరికీ తెలుసు. ఇది కాక పంచాంగంలో సుదూర ప్రాతంలో

పరిభ్రమించే గ్రహాల గణనంలో భూమిని ఒక చుక్కగా భావిస్తారు. అనగా ఆ గ్రహాల స్థితిని భూకేంద్రంగా లెక్క కడతారు. (Geo-centric longitudes) గ్రహస్థితిని UTC (Universal Time) లో చూపుతారు. దానిని వారి యిరువురి Standard time లో మార్చుకుంటారు. ఉదాహరణకు పౌర్ణమి UTC 11 గంటలకు మొదలవుతుంది అనుకుంటే అదే భారతకాలమానం ప్రకారం ఉదయం 5.30 గంటలకు IST మొదలవుతుంది. ఈ విధమైన మార్పులు, తిథి, నక్షత్ర, గ్రహ గతులకు సరిపోతుంది. భూభ్రమణం వలన సూర్యోదయ, సూర్యస్తమయాలు ఈ విధమైన offset కలిగితే రావు. అవి Latitudesఅక్షాంశంపై ఆధారపడి ఉండటంవలన ఆయా ప్రాంతపు Latitudes కి గుణించవలసి ఉంటుంది. అందుచేత భారతదేశంలో గుణించిన ముహూర్తాలకి zonal offsets లో మార్పు చేయడం సరికాదు. ఆయాప్రాంతాలకు గుణించిన పంచాంగాలు వాడాడం శ్రేయస్కరం. నవీన కాలంలో భారతీయులు ప్రపంచం అంతా విస్తరించి ఉండుట చేత ప్రతి ప్రాంతానికి గుణించిన పంచాంగాలు వాడుకలోకి వచ్చాయి.

❖❖❖❖❖

## శార్వరి నామసంవత్సరం

శ్రీ శార్వరి నామ సంవత్సరం 25-మార్చ్-2020 న ప్రారంభమై 12-ఏప్రిల్-2021 న ముగుస్తుంది.

శ్రీ శార్వరి నామ సంవత్సర నాయక - ఉపనాయక గ్రహములు: రాజు - బుధుడు, మంత్రి - చంద్రుడు, సేనాధిపతి - రవి, సస్యాధిపతి - గురువు, ధాన్యాధిపతి - కుజుడు, అర్ఘాధిపతి- రవి, మేఘాధిపతి - రవి, రసాధిపతి - శని, నీరసాధిపతి - గురువు, పశుపాలకుడు - బలరాముడు, పురోహితుడు - గురువు, పరీక్షకుడు - బుధుడు, గ్రామ పాలకుడు - చంద్రుడు, అశ్వాధిపతి - చంద్రుడు, దేవాధిపతి - గురువు, వస్త్రాధిపతి- రవి, రత్నాధిపతి - చంద్రుడు, మృగాధిపతి - రవి.

శ్రీ శార్వరి నామ సంవత్సరం ఫలితం: 60 తెలుగు సంవత్సరాలలో 34 వ సంవత్సరం. శ్రీ శార్వరి నామ సంవత్సరమునకు అధిపతి కుజుడు.

శ్రీ శార్వరి నామ సంవత్సరంలో శుక్ర మూఢమి సమయం: 28 మే 2020 న ప్రారంభమై 9 జూన్ 2020 వరకూ తిరిగి 01 ఫిబ్రవరి 2021 న ప్రారంభమై సంవత్సరాంతం వరకూ ఉండును.

శ్రీ శార్వరి నామ సంవత్సరంలో గురు మూఢమి సమయం: 14 జనవరి 2021 నుండి 13 ఫిబ్రవరి 2021 వరకు

శ్రీ శార్వరి నామ సంవత్సరంలో మకర సంక్రాంతి సమయం: 14 జనవరి 2021 ఉదయం 08.05 గంటలకు రవి గ్రహం మకర రాశిలోనికి ప్రవేశించును. ఈ సమయం నుండి ఉత్తరాయణ పుణ్య కాలం ప్రారంభం అగును.


**తుంగభద్రా నది పుష్కరములు:** శ్రీ శార్వరి నామ సంవత్సరంలో **20 నవంబర్ 2020 వ తేదీ ఉదయం 06.26 నిముషాలకు** గురు గ్రహం మకర రాశి లోనికి ప్రవేశించడంతో పవిత్ర తుంగభద్రా నదికి పుష్కరాలు ప్రారంభం అవుతాయి.

❖❖❖❖❖

వాహిని మాసపత్రిక ప్రతి నెల మన తెలుగువారందరికోసం అన్ని శీర్షికలతో వెలువరించటం అనేది ఒక పెద్ద బృహత్కార్యం. మాసపత్రిక చేయడం అనే విషయం ఒక్క రోజులో జరిగేది కాదు. వాహిని మాసపత్రిక చదువుతూ, ప్రొత్సహిస్తూ, శీర్షికలు, కథలు కవితలు అందిస్తున్న ప్రోత్సాహకులకోసం వాహిని రెండవ తెలుగు సాహితీసదస్సు మార్చి 29 వ తేదీన నిర్వహిస్తున్నాము. మన అచ్చమైన, తీపి తీపి తెలుగు భాషలో చక్కని ఉపన్యాసాలకు వేదిక. తెలుగు వారంతా ఈ శార్వరి నామసంవత్సరంలో సాహిత్యంలో విశేష కృషి చేసిన వ్యక్తుల గురించి, తెలుగు భాష, పద్యాలు సాహిత్యం ప్రధాన అంశాలుగా వేదిక సిద్ధం కాబోతున్నది. మన తెలుగు భాష, సాహిత్య భాండాగారంలో అమృతసుధలను ఆస్వాదిద్దాం.తప్పకుండా తెలుగు మీరంతా వస్తారు కదూ. వివరాలు కరపత్రంలో చూడండి.









# సిడ్నీ తెలుగు వాహిని రెండవ సాహితీ సదస్సుకు ఆహ్వానం



**సిడ్నీ తెలుగు అసోసియేషస్ ఆధ్వర్యంలో**

**తెలుగువాహిని రెండవ సాహితీ సదస్సు**

**నిర్వహించబడుతోంది**

**వేదిక: West Epping Community Centre,**

**Dent Street, Epping, NSW 2121**

**తేది: మార్చి 29, 2020**

**సమయం: 11.30 am – 3.30 pm**

తెలుగుభాషా ప్రేమికులలకు, సాహిత్యాభిమానులలకు, వాహిని పాఠకులలకు రెండవ తెలుగుసాహితీ సదస్సుకు ఇదే మా ఆహ్వానం. చక్కనైన, మన తీయనైన తెలుగు భాషలో ఉపన్యాసాలకు వేదిక. మీలో తెలుగు భాష, సాహిత్యం, కవులు, రచనలు అంశాలపై ప్రసంగించదలుకున్నవారు మీ పేరు నమోదు చేసుకోవాలని మనవి చేస్తున్నాము.

అలాగే ఈ సాహితీ సదస్సు కు హాజరు కాదలచుకున్నవారు, భోజన సదుపాయము ఏర్పాటు నిమిత్తమై **RSVP** తప్పక ఇవ్వవలసి ఉంటుంది మార్చి **15**వ తేదీలోగా.

**వివరాలకు సంప్రదించండి:**

శ్రీమతి విజయ గొల్లపూడి 0438 293 687

సమయం, సీట్లు పరిమితము కావున త్వరపడి మీ పేరును నమోదు చేసుకోవలసినదిగా కోరుతున్నాము. మీరు ప్రసంగించవలసిన అంశం వివరాలు ఈ మెయిలు ద్వారా vahini@sydneytelugu.org కు పంపండి.

## శార్వరి నామ సంవత్సర శుభాకాంక్షలు!

శ్రీమతి విజయ చావలి, సిడ్నీ





తే. మండుటెండల వడలెగ మావి కొమ్మ
చిగురు కొమ్మల కోయిల చిన్నబోయె
వరద వానల నడుమన వాగు పొంగె
కష్టసుఖముల సరళిన కన్ను తడిసె

తే.  పాత వత్సర చివరిలో పాట్లు కలిగె
కటిక చీకటన్నర్థము కలుగు నామ
వత్సరమ్మిది శార్వరి, వలదు శంక
మంగళకరముగ వుగాది మహిని వచ్చు.

తే . ప్రకృతి విపరీతాల లో రాక తెచ్చె
శార్వరి వుగాది పండుగ శాంతి, సుఖము
నిచ్చు జనుల కాహ్లాదము నిజము కనుము
ఆరు రుచుల నాస్వాదింప రండి మీరు !

ఆ.   ఆరు రుచుల కలుపు అర్థమగును నీకు
తీపి , పులుపు, చేదు తీరు బతుకు
స్థితులు గతులు చూడ తెలియుపంచాంగముస్
గ్రహము  గతులు మారి ఘనము  తెచ్చు.

❖❖❖❖❖

శ్రీ గురుభ్యో నమః శ్రీ మహాగణపతయే నమః శ్రీ మాత్రే నమః



# బ్రహ్మ శ్రీ డా. సామవేదం షణ్ముఖశర్మ గారి ప్రవచన మహాయజ్ఞము

## సిడ్నీ తెలుగు అసోసియేషన్ వారి సౌజన్యంతో

**Date: 4th March - 10th March 2020**
**Venue: Strathfield South Public School**
**457 Liverpool Road, Strathfield South, Sydney, NSW 2135**

## సమన్వయ సరస్వతి, బ్రహ్మశ్రీ డా. సామవేదం షణ్ముఖశర్మ గారు

సనాతన ధర్మంలో గురువులు, మహాపురుషులు మరియు శ్రీదత్తాత్రేయ, శ్రీవేంకటేశ్వర, శ్రీఆంజనేయ దేవతా వైభవములతో పాటు శ్రీ కాశీ మాహాత్మ్యము, శ్రీ కాలభైరవ తత్వము వంటి అంశములపై ప్రవచనములు అందించబోతున్నారు

ఈ కార్యక్రమాలకు సకుటుంబ సమేతంగా విచ్చేసి భగవత్కృపకు పాత్రులుకమ్మని కోరుకుంటున్నాము

## CONTRIBUTIONS

**All Days** $116 per family OR $58 per head **Single Day** $10 per head

**Aditional Sponsorships**

- Fruit Platter for distribution by Sri Guruji after Aarathi at the end of Pravachanam
- Tea, coffee and cutlery at the venue during the program

Please contact Dr Sundaram Rachakonda-Program convener for additional sponsorships

**Payment Modes**

Bank Transfer: BSB 012 083; A/C 416850535. Bank: ANZ. A/c name: R GOPIKRISHNA
Description: "SS20<your *family name*>" and email receipt to Treasurer

Cheque : Drawn in favour of Gopikrishna Raghavulu
Post to PO BOX 2076, Homebush West, NSW 2140

## THE TEAM

| | |
|---|---|
| **Convener** | Dr Sundaram Rachakonda, 0413019240, rlksumeru@gmail.com |
| **Treasurer** | Sri Gopikrishna Raghavulu, 0411208767, gopikala@hotmail.com |
| **Secretary** | Sri Rajagopal Maddali, 0421808858, rajagopal.m@gmail.com |
| **Venue Volunteer Coordinator** | Sri Sai Gollapudi, 0409907934, gollapudisai@gmail.com |
| **Catering & Food** | Smt Vanaja Khandavalli, 0438088287,vanaja.khandavalli@gmail.com |
| **Contributions** | Smt Laxmi Rachakonda, 0412135099, laxmi_rachakonda@yahoo.com.au |

**Other Sites**

| | | |
|---|---|---|
| Perth | 14-19th Feb 2020 | Sri Murthy Eranki: 0409 377 480 |
| Adelaide | 20-25th Feb 2020 | Sri Uday Bhaskar Nidumolu: 0417 755 871 |
| Melbourne | 26th Feb -2nd March2020 | Smt Ramani Bommakanti:0435 551 435 |
| Canberra | 3rd March 2020 | Smt Sri Sudha Vemuri:0420 979 775 |
| Brisbane | 15th -22nd March 2020 | Dr Prasad Challa:0427 634 927 |

**PLEASE NOTE**

During the program, small children are not allowed inside the hall and parents are not allowed to leave children to play outside the auditorium in view of their safety.
No childcare facilities available at the venue. We regret the inconvenience
Parking: off-street at the venue

Please help us making this event plastic free

శ్రీ గురుభ్యో నమః　　శ్రీ మహాగణపతయే నమః　　శ్రీ మాత్రే నమః



# బ్రహ్మ శ్రీ డా. సామవేదం షణ్ముఖశర్మ గారి ప్రవచన మహాయజ్ఞము

## సిడ్నీ తెలుగు అసోసియేషన్ వారి సౌజన్యంతో

## DAY-TO-DAY PROGRAM

| DATE-TIME | TIME | TOPIC | VENUE |
|---|---|---|---|
| 4th March 2020 Wednesday | 1900-2100hrs | * Welcome program to Guruvu garu - 45 mins<br>* Guruvu gari talk on "Sanatana Dharmam lo Guru Vaibhavam" - 45 mins<br>* Meet and Greet Guruvu garu - 30 mins | Strathfield South Public School 457 Liverpool Rd Strathfield South NSW 2135 (Entrance via Telopea Avenue) |
| 5th March 2020 Thursday | 1900-2100hrs | * Sanatana Dharmam lo Guruvulu, Mahapurushulu Part 1 - Sri Dattatreya Vaibhavam | |
| 6th March 2020 Friday | 1900-2100hrs | * Sanatana Dharmam lo Guruvulu, Mahapurushulu Part 2 - Sri Dattatreya Vaibhavam | |
| 7th March 2020 Saturday | 1400-1800hrs | * Sanatana Dharmam lo Guruvulu, Mahapurushulu Part 3 - Puranallo Prasiddha Guruvulu, Siddha Purushulu (with 30 mins break in between) | |
| 8th March 2020 Sunday | 1400-1800hrs | * Sri Venkateswara Vaibhavam<br>* 30 mins break<br>* Felicitation to Guruvu garu followed by dinner | |
| 9th March 2020 Monday | 1900-2100hrs | * Sri Kashi Vaibhavam & Sri Kalabhairava Tatvam | |
| 10th March 2020 Tuesday | 1900-2100hrs | * Sri Anjaneya Vaibhavam | |

**Note: Dinner will be served before the event between 6-7 PM on weekdays and after 7PM during weekends**

**Please be seated at the venue 15 minutes before the lecture and keep silence**

## THE TEAM

| | |
|---|---|
| **Convener** | Dr Sundaram Rachakonda, 0413019240, rlksumeru@gmail.com |
| **Treasurer** | Sri Gopikrishna Raghavulu, 0411208767, gopikala@hotmail.com |
| **Secretary** | Sri Rajagopal Maddali, 0421808858, rajagopal.m@gmail.com |
| **Venue Volunteer Coordinator** | Sri Sai Gollapudi, 0409907934, gollapudisai@gmail.com |
| **Catering & Food** | Smt Vanaja Khandavalli, 0438088287,vanaja.khandavalli@gmail.com |
| **Contributions** | Smt Laxmi Rachakonda, 0412135099, laxmi_rachakonda@yahoo.com.au |

**PLEASE NOTE**


During the program, small children are not allowed inside the hall and parents are not allowed to leave children to play outside the auditorium in view of their safety. No childcare facilities available at the venue. We regret the inconvenience

Parking: off-street at the venue

Please help us making this event plastic free

# సర్వశాస్త్ర సమన్వయ శిరోమణి శ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారు

శ్రీమతి విజయ గొల్లపూడి, సిడ్నీ




శ్రీ మాత్రేనమః I

శివాయ గురవేనమః II

శ్రీ విష్ణురూపాయ నమఃశ్శివాయ I

మాతా మరకతశ్యామా మాతంగీ మదశాలినీ I

కుర్యాత్ కటాక్షం కళ్యాణీ కదంబవనవాసినీ II

విమలపటీ కమలకుటీ పుస్తక రుద్రాక్ష శస్తహస్తపుటీ I

కామాక్షి పక్ష్మలాక్షి కలిత విపంచీ విభాసి వైరించీ II

శారదా శారదాంభోజ వదనా వదనాంబుజే |

సర్వదా సర్వదాఽస్మాకం సన్నిధిం సన్నిధిం కుర్యాత్ ||

శ్రుతిః స్మృతి పురాణానాం ఆలయం కరుణాలయం |

నమామి భగవత్పాదం శంకరం లోక శంకరం ||

**ఆహా ఎంత తాదాత్మ్యం ఆ కంఠంలో!**

సర్వదేవతలను సమన్వయం చేస్తూ వారు ప్రవచనం ప్రారంభించగానే వినే భక్తుల మది పూర్తి ఏగాగ్రచిత్తమవుతుంది. వారు చెప్పే అమృతతుల్యమైన విషయాలు ఆలకిస్తుంటే మనసులో సందిగ్ధాలు పటాపంచలవుతాయి. అటునిటు ఊగిసలాడే మనసుకు వారి భాషణలు స్థిరత్వాన్ని చేకూరుస్తాయి. చపలచిత్తమైన బుద్ధికి ఒక సన్మార్గాన్ని సూచిస్తాయి ఆ వేదనాదాలు. యాంత్రికజీవనంలో కొట్టుమిట్టాడే మనిషి జీవనానికి శ్రీ సామవేదం షణ్ముఖశర్మగారి ప్రవచనభాష్యాలు మనిషిగా నువ్వేమిటో తెలుసుకోమని గమ్యాన్ని నిర్దేశిస్తాయి. రాను రాను స్వార్థం, మాయమోహాలు హెచ్చుమీరుతున్నపుడు విషపూరితమైన మెదడుకు వారి ప్రవచనాలు డీటాక్సిఫై చేసే దివ్య ఔషధాలు.

మన వేదాలలో సారాన్ని అతి సులభరీతిలో అందరికీ అర్థమయ్యే రీతిలో విడమర్చి చెప్పటం వారి ప్రత్యేకత. అంతేగాక ఇక్కడ విదేశాలలో పాశ్చాత్యులు వేదాలగూర్చి రాసిన పుస్తకాలలో విషయాలను కూడా తెలియచెపుతారు. ఇహంలో ఎలా నడుచుకోవాలి, పరంలో భగవంతుని ఎలా చేరుకోవాలో, ఇంకా మోక్షమార్గాలు నిర్దేశిస్తారు వారి అంశాలలో.

ప్రవచనాలలో వారు అందిచే ఒక పార్వతీ కల్యాణం, దక్షిణామూర్థి వైభవం ఇలా ఎన్నెన్నో వారు గొంతెత్తి చెప్పగానే ప్రత్యక్షంగా వింటున్న భక్తులకు అక్కడ కనులముందు దృశ్యం సాక్షాత్కరించినట్టుగానే ఉంటుంది.

విదేశాలలో ఉంటున్న ప్రవాసాంధ్రులను సన్మార్గంలో నడిపించడానికి, జీవితంలో ఒడిదుడుకులను ధైర్యంగా ఎదుర్కోవడానికి భగవంతుడే పంపిన సద్గురువు.

శ్రీ సామవేదం షన్ముఖశర్మగారి రాకతో ఆస్ట్రేలియా దేశం మరోసారి సుసంపన్నం అయింది.

సిడ్నీ మహానగరానికి విచ్చేస్తున్న భగవదాంశ స్వరూపులు **శ్రీ సామవేదం షణ్ముఖ శర్మగారికి, వాహిని** మాసపత్రిక ఘనస్వాగతం పలుకుతోంది.

❖❖❖❖❖




❖❖❖❖❖

# వాహిని ఈ మాసపు ప్రశ్నావళి

**'వాహిని'** మాసపత్రికలో ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినవారిలో **ఒకరికి** **Just Cakes** వారిచే $25 విలువ గల Gift Voucher కానుకగా అందించబడుతుంది.

- 'రాజశేఖర చరిత్ర' నవలను రచించినదెవరు? ఆ రచయిత గురించి విశేషాలు ఐదు పంక్తులకు మించకుండా రాసి పంపండి.
- వ్యంజనములు అనగా ఏమి?
- మీ సమాధానాలను మార్చి 25వ తేదీలోగా vahini@sydneytelugu.org కు ఈ మెయిల్ చేయండి.




❖❖❖❖❖



తెలుగు అసోసియేషన్ సిడ్నీ
TELUGU ASSOCIATION INC.,SYDNEY
WELCOMES
శ్రీ శార్వరి
ఉగాది 2020
సంగీత విభావరి
LIVE CONCERT
www.facebook.com/sydneytelugu
www.sydneytelugu.org
Telugu Association Sydney
Musicians from Swarabhishekam
Performaces by Local Talent
SRI KRISHNA
SUNITHA
SIRI SAMPADA
Trust . Innovation . Tradition
17TH MAY 2020 SUNDAY, 03:00PM - 09:00PM
Multi Purpose Centre, Pacific Hills Christian School, 9 Quarry Rd,Dural NSW 2158
FREE PARKING II WELCOME SNACKS II STALLS
VVIP $100
VIP $50
ADULT $20
CHILD $10
LIFE MEMBER STUDENT $15
FARE INCLUDES DINNER
CELEBRATE THIS EVENT WITH YOUR FAMILY AND FRIENDS
CENTRAL EQUITY
Apex Dental Centre
Gentle. Caring. Quality Dentistry
VINS Taxation Services
TaxNET
Venkat Kantpudi
Mortgage Broker & Tax Agent
Mobile: 0421374365
SMG Stone
SMG Stone pty ltd.
Mirchi Masala
INDIAN CUISINE
lolu ginger
ARA VAULTS
Family Care GP
SIRI SAMPADA
SoftLabs
Demands Delivered
Rainbow Dental Practice
Dr. Shalini Sunkara
Call: 02 8021 5285
INDAUS IMMIGRATION
Home to all your migration needs...
Swagath
Sweet UTSAV
PARADISE
RRMC RAILWAY ROAD MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE
RAY
Finance Group
Dosa Hut
Designed by DSLRcrew - 0403226300
For sponsorships, stalls at the venue , contact EC members
For Further Details & Tickets Contact: Madhu Byreddy 0425209397 | Vani Motamarri 0418184111
Murthy Voleti 0402137475 || Mohan Kumar Parasu 0419219526 || Hari Kolluri 0425291032| Raj Gunnam 0431712501
President: SATEESH BV RAJU Mobile: 0408469758 Email: ec@sydneytelugu.org

# అమ్మ ఫోటో

శ్రీమతి పొత్తూరి విజయలక్ష్మి, హైద్రాబాద్

"ఎండలు ఎక్కువగా ఉన్నాయి. ముందు ఫంక్షన్ వుంది. ఇప్పుడు ఊరి ప్రయాణం అవసరమా అంది మధు అత్తగారు శ్రీలక్ష్మి.

"చెప్పి చూశాను. వినలేదు. ఏమన్నా అంటే మూడు పాడైపోతుంది. వెళ్ళనీ "అంది మధు భార్య కళ. తెల్లవారుజామునే ప్రయాణం. దారిలో తినడానికి ఇడ్లీలు ,లంచ్ కి పెరుగన్నం, పెద్ద కాన్ లో మంచినీళ్లు ఇంకా కూల్డ్రింకులు అన్నీ రెడీ చేశారు.

జాగ్రత్త జెట్లాగ్ తీరకుండానే హైరానా పడిపోతున్నారు. హెల్త్ పాడైతే కష్టం, మధ్యలో ఫోన్ చేస్తూ ఉండండి అని వంద జాగ్రత్తలు చెప్పింది. కళ సరే. అని కారు ఎక్కాడు మధు. " విజయవాడ వెళ్లి అక్కడి నించి వెళ్దాం సార్.కాస్త దూరం అయినా ఇదే సుఖం. గుంటూరు రోడ్డు అంత బావుండదు అన్నాడు."డ్రైవర్ .

"నీ ఇష్టం అలాగే కానీ".అని సమాధానం చెప్పాడు మధు..

ఇదే ఆఖరు ప్రయత్నం. దొరికితే సరే. లేకపోతే నాకు ప్రాప్తం లేదు అనుకుంటాను . ఏవిటో ఈ విచిత్రం . ఇలాటి అనుభవం ఎవరికీ కలుగదేమో అనుకున్నాడు. పక్కనే వున్న ఓ పుస్తకం తీసాడు.ఒక పేజీ తిప్పాడు. అందులో వుంది ఓ గ్రూప్ ఫోటో.

ఇంచుమించు 60 మంది ఉన్నారు ఆ ఫోటోలో. వెనక వరుస లో ఆడవాళ్ళు నిలబడి వున్నారు. ఆశగా వెతుక్కున్నాడు. ఎవరు! ఇందులో ఎవరు? .అనేదే ప్రశ్న. సమాధానం కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు.

మధు చాలా ఏళ్ల కిందటే అమెరికా వెళ్ళిపోయాడు. అక్కడే సెటిల్ అయిపోయాడు .కాకపోతే మాతృ భూమి అంటే చెప్పలేనంత మమకారం. తగని బంధు ప్రీతి వుంది అతనికి. రెండేళ్లకు ఒకసారి వస్తూనే వుంటాడు. అతనికి అరవై ఏళ్లు నిండాయి. షష్టి పూర్తి ఇక్కడ చేసుకోవాలి అని సరదా పడ్డాడు. పిల్లలు కూడా సరే అన్నారు.

ఇక్కడ వున్న అతని తమ్ముడు,చెల్లెళ్ళు అత్త మామలు, బావమరిది ,చాలా ఆనందించారు. అన్ని ఏర్పాట్లు మేము చేస్తాం అన్నారు.

ఆ వేడుక రెండు నెలలు వుండగా ఒక సంఘటన జరిగింది.

వారి కుటుంబం లో ఒక గొప్ప వ్యక్తి వున్నారు. పెద్ద పదవుల లో పనిచేసి ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించాడు.

ఆయన శత జయంతి ఘనంగా చేశారు ఆయన కుటుంబ సభ్యులు. ఆ సందర్భం గా ఆయన జీవితం లోని ముఖ్యమైన విషయాలను వివరిస్తూ ఒక అద్భుతమైన పుస్తకం వేయించారు. అందులో ఫోటోలు చాలా వేశారు.

ఆ పుస్తకం బంధువులు అందరికీ ఉచితంగా పంచి పెట్టారు. అందులో ఒక ఫోటో వైరల్ అయిపోయింది.

ఎప్పుడో పల్లెటూళ్ళో జరిగిన పెళ్లి లో తీసిన గ్రూప్ ఫోటో. అందులో పిల్లా పెద్దా కలిపి అరవై మందికి పైగా వున్నారు.

ఆ ఫోటో చూసి అందరూ కాల గర్భంలో కలిసి పోయిన తమ పెద్దవాళ్ళ ను చూసి ఆనందించారు.

అలా ఆ ఫోటో వాట్సాప్ లో మధుకి చేరింది. అందులో అతని తండ్రి వున్నాడు. ఆయన ఫోటో చూశాక మధులో ఏ మూలనో వున్న కోరిక బయట పడింది. అతనికి తల్లి లేదు. మూడేళ్ల వాడుగా వున్నప్పుడే పోయింది. తండ్రి మళ్లీ పెళ్లి చేసుకున్నాడు. ఆవిడ మధుని ప్రేమగా నే చూసుకుంది. ముగ్గురు చెల్లెళ్ళు,తమ్ముడు. జీవితం లో లోటు ఏమీ లేదు. బుద్ధి తెలిశాక అమ్మ ఎలా వుంటుందో చూడాలనిపించింది. ఆవిడ,నగలు,వస్తువులు వున్నాయి గానీ ఫోటో లేదు. తండ్రి పోయాక ఆయనకీ, ఆయనతో పాటు తల్లికీ సంవత్సరానికి ఒకసారి తద్దినం పెట్టే బాధ్యత మధు మీద పడింది.

గయ వెళ్లి అక్కడ కార్యక్రమం జరిపి వచ్చాడు

అమెరికాలో వున్నా అక్కడి గుడికి వెళ్లి జరిపి వచ్చేవాడు. తల్లి తిథి నాడు మీ తల్లిగారిని తల్చుకుని నమస్కారం చేసుకోండి అంటే అతని మనసు లోబాధ. అమ్మ ఎలా ఉంటుందో తెలియదు కదా అని ఓ నమస్కారం చేసుకునేవాడు.

మళ్లీ ఇంతకాలానికి ఆ ఫోటో వల్ల ఆశ చిగురించింది. ఆ ఫోటోలో అమ్మ కూడా ఉండే వుంటుంది. ఎక్కడ ఉంది అని గుర్తు పట్టే వాళ్ళు లేరు. ఆ తరం వాళ్ళు ఎవరైనా ఉన్నారేమో అని వెతికి వాళ్లకు ఫోన్లు చేసి ఆ ఫోటోలో మా అమ్మ ఎక్కడ ఉందో గుర్తుపట్టగలరా అని అడిగాడు. అబ్బో ఎప్పటి మాట మేము ఎరగం అనేశారు.

షష్టి పూర్తి కోసం ఇండియాకు వచ్చాక పాతతరం బంధువులు కొంతమంది ఉన్నారు అని తెలిసి ఓపికగా ఫోటో తీసుకుని వాళ్ల దగ్గరికి వెళ్లి అడిగాడు. ఫలితం శూన్యం. ముగ్గురు నలుగురు మాత్రమే వున్నారు. వాళ్ళు ఎవ రూ గుర్తుపట్టలేదు. ఇక లాభం లేదు అని ఆశ వదిలేసు కుంటున్న సమయం లో ఒక సమాచారం తెలిసింది. మధు తల్లి పుట్టింటి వారిది వరగాని. ఆ వూళ్ళో నరసమ్మ గారు అని ఒకావిడ వుంది.ఆవిడ వయసు వందేళ్లు అని, తన పనులు తానే చేసుకుంటుందని పేపర్లో వేశారట.

ఆవిడకు ఏమైనా తెలుస్తుం దేమొ. అని ఆశ కలిగింది. వాళ్ళ ఫోన్ నంబ ర్లు ఏమీ తెలియవు కాబట్టి స్వయంగా బయలు దేరాడు.ముందు పోనీలే పాపం అని జాలి పడ్డా రాను రాను అతని ఆరాటానికి విసుగు వేసింది ఇంట్లో వాళ్ళకి భార్య నచ్చచెప్పి చూసింది. ఇదే ఆఖరు ప్రయత్నం. .ప్రామిస్. అని మాట ఇచ్చాడు.

కారు ఎక్కగానే నిద్ర .డ్రైవర్ ఆపి టిఫిన్ తినమంటే తిని మళ్లీ పడుకున్నాడు. గమ్యం చేరే సరికి పన్నెండు గంటలు అయింది. గుంటూరు దాటాక పెదనందిపాడు వెళ్లే దారిలోవుంది వరగాని. చిన్న వూరు. ఆ వూళ్ళో అడిగితే నరసమ్మ గారి ఇల్లు గుర్తు చెప్పారు. చిన్న డాబా ఇల్లు. వెళ్లి తలుపు తడితే ఒక మధ్య వయసావిడ తలుపు తీసింది. ఎవరు మీరు అంటే చెప్పాడు.

ఏం కావాలి అంటే నరసమ్మ గారితో పని వుంది అన్నాడు.

ఏం పని అంటే ఎలా చెప్పాలో అర్థం కాలేదు.

అతని వాలకం చూసి ఏ పేపరు వాళ్ళో అనుకుని

"మా వారు భోజనం చేస్తున్నారు . కూర్చోండి ."అని కుర్చీ చూపించి ఫ్యాన్ వేసి వెళ్ళిపోయింది.

కూచున్నాడు. కాసేపటి తరువాత వచ్చాడు ఆ ఇంటి యజమాని. అతను నరసమ్మ గారి మేనల్లుడు.

తనని పరిచయం చేసుకుని నరసమ్మ గారితో పని వుండి వచ్చాను. అంటూ క్లుప్తంగా చెప్పాడు.

అతనికి అయోమయం గా అనిపించింది.

రండి అంటూ తీసుకు వెళ్ళాడు.

ఇంటి వెనకాల ఖాళీ స్థలం. వేప చెట్టు కింద మంచం వేసుకుని పడుకుంది నరసమ్మ.

"అత్తయ్యా, భట్టిప్రోలు గోపాల రావు గారి మనవడు ట. నీకోసం వచ్చారు ." అని చెప్పి మంచం పక్కనే కుర్చీ వేశాడు.

ఎండిపోయి ఒరుగు లా.వుంది నరసమ్మ. వందా నిండాయి. అయినా బాగానే వుంది. జ్ఞాపక శక్తి తగ్గలేదు. ఆ పేరు వినగానే లేచి కూచుంది.

"ఏనాటి గోపాలరావు. ఏనాడో ఇల్లు పొలాలు అన్ని అమ్మేసుకుని వెళ్ళిపోయారు.

ఆయన మనవడివా? "అంటూ చెయ్యి పట్టుకుని తన పక్కనే కూర్చోబెట్టుకుని ఎవరి పిల్ల వాడివి అబ్బాయ్. అని అడిగింది.

"మా అమ్మ పేరు దమయంతి." చెప్పాడు

"దమయంతి కొడుకువా? నా తండ్రే. ఎన్నాళ్ళకు చూసాను." అని తల నిమిరింది.

"మా అమ్మ మీకు తెలుసా? " అడుగు తుంటే కంఠం వణికింది.

"అయ్యో తెలియక పోవడం ఏమిటయ్యా. బాగా తెలుసు. నాకంటే వయసులో ఎంతో చిన్నది.

ఎంత చక్కగా ఉండేది. ఇక ఆ కంఠం. గొంతు విప్పి పాడితే  చెవుల్లో అమృతం పోసినట్టు ఉండేది. అన్నీ ఇచ్చి ఆయుర్దాయం ఇవ్వలేదు ఆ దేవుడు.

మొదటి పురుడు సమయం లో నేను దగ్గరే వున్నాను. రెండో కాన్పుకు వచ్చినప్పుడు ఊళ్లో లేను.

తల్లీ బిడ్డా ఇద్దరూ దక్కలేదు. " అని పాత సంగతులు చెప్పుకు వచ్చింది. మధుకు దుఃఖం ఆగలేదు.

తనతో తీసుకువచ్చిన ఆ పుస్తకం తీసి  ఫోటో ఆవిడ చూపించాడు.

"ఈ ఫొటోలో మా అమ్మను గుర్తు పట్ట గలరా?" ఆశగా అడిగాడు. కళ్ళజోడు తెమ్మని అది పెట్టుకుని చూసింది.

ఎవరి ఫోటో. ఎక్కడిదీ అని బోలెడన్ని వివరాలు అడిగింది. తెలిసినంత వరకూ చెప్పాడు.

"మా అమ్మ ఏది?" అని మరో సారి అడిగాడు. ఆవిడ చూసింది.

"ఇదుగో . ఇదీ దమయంతి."అంటూ చూపించింది.

కళ్ళ నీళ్ళు తిరిగాయి మధుకి. అమ్మ కనిపించలేదు. కళ్ళు తుడుచుకున్నా చెలమలో వూరినట్లు వూరుతున్నాయి.

కాసేపటికి సర్దుకుని చూశాడు. చిన్న బిడ్డను ఎత్తుకుని వుంది.

"మా అమ్మేనా. మీరు సరిగా గుర్తు పట్టారా?" దీనంగా అడిగాడు.

"నేను దమయంతిని గుర్తు పట్టలే నా. చిన్న తనం నుండీ తెలుసు. ఇదుగో ఆ చిరునవ్వు.

మా దమయంతి. చేతుల్లో పసివాడు ఎవరూ?" అని గుర్తు చేసుకుంది.

"నా మొహం .ఇంకెవరూ. నువ్వేగా. దమయంతి. ఏకైక సంతానానివి..నువ్వే." అంది.

మళ్లీ దుఖం ముంచుకు వచ్చింది.

"వూరుకో నాయనా" అని ఓదార్చింది నరసమ్మ .కాసేపు ఆవిడ దగ్గరే కూచున్నాడు. తల్లి గురించి  వివరాలు చెప్పించు కున్నాడు. ఆవిడకు నమస్కారం చేసి బయలుదేరాడు.

కారెక్కి చూసుకుంటే నాలుగు మిస్డ్ కాల్స్ భార్య దగ్గర నుంచి. ఫోన్ చేసి శుభ వార్త చెప్పాడు. నీకు  పంపుతాను అంటూ ఫోటో తీసి పంపించాడు. అమ్మను తనివి తీరా చూస్తూ వుండిపోయాడు. మధు షష్టి పూర్తి  ఘనంగా జరిగింది.

బ్యాక్ డ్రాప్ లో దమయంతి ఫోటో పెట్టారు. మా అమ్మ. నేను. అని అందరికీ చెప్పుకుని మురిసిపోయాడు షష్టి పూర్తి పెళ్ళికొడుకు.

❖❖❖❖❖

# STA Vanitha Mandali Presents –

## Women's Day & Holi Event

Come along with Family and Friends with your colourful and comfortable outfits to Enjoy the Fun Filled Event.

Entry fee: Adults $10 per person or $25 per family (2 adults & 2 children) Lunch will be served




**Activities planned:**

Garland making · Cooking Demos

Zumba · Yoga and breathing exercises

Closes off with Holi celebrations




International Women's Day







**When: Sunday, March 22nd 2020**

**Time: 10:30 AM to 2:30 PM**

**Venue: West Epping Community Centre, Dent Street, Epping, NSW-2121**






| Name | Contact no. | Name | Contact no. | Name | Contact no. | Name | Contact no. |
|---|---|---|---|---|---|---|---|
| Shoba Vennelakanti | 0409420097 | Neeraja Nambur | 0406284318 | Lakshmi Theertham | 0402345007 | Bhanu Varanasi | 0404526786 |
| Vani Motamarri | 0418184111 | Susheela Ayalasomayajula | 0423684465 | Sangita Sagi | 0421640719 | Jyothi Voleti | 0411887462 |
| | | Sasikala Raghavulu | 0413328763 | Malathi Pola | 0469304247 | | |

# ఆనాటి జ్ఞాపకాలు

చాందిని బల్లా, సిడ్నీ








కురుస్తున్న ఈ చిట పట వర్షం..

గుర్తొచ్చేనా ఆనాటి జ్ఞాపకం..

పెద్ద పెంకుటిల్లు..

ఎదురుగా ఉన్న జామ చెట్టు..

అటేపున ఏపుగా ఎదిగిన టేకు..

ఎడమవైపున ఉన్న సపోటా చెట్టు..

ఆ వెనుకనే పచ్చటి పొలాలు..

ఆ పక్కనే చింత చెట్టు..

తొంభైఆరులో వచ్చిన తుఫాను..విరుచుకుపడిన గాలి..

కటకటాలు వెనక నిలబడి భయం భయంగా చూసిన క్షణాలు..

చిన్న మట్టి నీటి గుంటలు..

అరవిరిసిన కనకాంబరాలు..

బావి నీటిలో చుక్కల్లా వాన చినుకులు..

సపోటాను ఆనుకుని ఉన్న నాచు మొక్కలు..

పక్క బారెడు లెక్కన అమ్మ బడి..

ఫర్లాంగు దూరంలో గ్రామ దేవత ధనకాసులమ్మ గుడి..

ఎదురుగా పిల్ల కాలువ, దాని మీద బెరడు వంతెన..

పెద్ద వంతెన దగ్గర కొట్టులో గోలి సోడా..

రేఖ వాళ్ళ కొట్టులో కొన్న పిప్పరమెంటు ..

ఇమ్లి చాకోలెటు..

ఇంటి వెనకున్న గడ్డి మేటు..

చెట్టు కింద దెయ్యం నాకేం భయం కబడ్డీ ఆటలు..

నాకు ఇప్పటికి రాని చింత పిక్కలాట..

ఎంతో బాగా ఆడిన కుంటాటలు..

చెల్లి తో పాటు నవ్వారు మంచం వెనక దాక్కుని ఆడిన దాగుడు మూతలు..

అలాగే వాన లో చెల్లి తో సరదాగా తిరిగిన మూడు చక్రాల సైకిలు..

అది చూసి నాన్న చిరు కోపం తో చరచిన నాలుగు దెబ్బలు..

తెల్లవారగానే నానమ్మ ప్రార్థనలు..

తాతయ్య తో చేసిన వచ్చిరాని సూర్య నమస్కారాలు..

మధ్యాన్నం అమ్మ నెయ్యి వేసి తినిపించిన కూరలు..

రాత్రి పూట మడత మంచం పై పడుకుని నాన్న చెప్పిన లిల్లీపుట్ కథలు..

బొమ్మల బిస్కట్లు..

హీమాస్ పిగ్గీ బ్యాంకు..

గోడమీద క్రేయాస్ తో గీతలు..

బుల్లి సేవెండు సూట్ కేసులు..

కొబ్బరి పుచ్చులు..ముంజుకాయలతో చేసిన బండి..

పెద్ద ఉసిరికాయలు..

కాకి ఎంగిలి..

పంటి లో దాటిన గోదావరి..

రాగి నాణేలు..

మామిడికాయలు కోయడానికి వాడే గెడ కర్ర..

బావిలో పడేసిన చేద..

ఇంకా ఎన్నో ఎన్నో..

గుర్తొచ్చేనా ఆనాటి జ్ఞాపకాలు..

మరిపిస్తూ ప్రస్తుతాన్ని..

❖❖❖❖❖

WESTMEAD DOCTORS



**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

## GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

## ONSITE PATHOLOGY

# అరుదైన వ్యక్తులు

వెబ్ సేకరణ, శ్రీ మధు బైరెడ్డి, సిడ్నీ

గత సంచికలో లీపు సంవత్సరం గురించి విజయ మాధవి గారు ప్రస్తావించారు. లీపు సంవత్సరంలో ఫిబ్రవరి 29 నాడు జన్మించిన ఇరువురు ప్రముఖ భారతీయుల గురించి తెలుసుకుందాము.

**మొరార్జీ దేశాయ్:**



జననం: 29 ఫిబ్రవరి 1896 . మొరార్జీ దేశాయ్ స్వాతంత్ర సమరయోధుడు మరియు భారతదేశానికి 4వ ప్రధాని. అంతే కాక తొలి కాంగ్రెసేతర ప్రధాని కూడాను. 1977 మార్చి నుండి 28 నెలలు భారతదేశానికి ప్రధానిగా సేవలందించారు. ఇక్కడ ఇంకొక అరుదైన విషయమేమంటే భారత మరియు పాకిస్తాన్ దేశాల అత్యున్నత పురస్కారాలైన భారత రత్న మరియు నిషానే పాకిస్తాన్ లను పొందిన ఏకైక భారతీయుడు మన మొరార్జీ దేశాయ్. అంతే కాకుండా మొరార్జీ దేశాయ్ అంతర్జాతీయంగా, తన శాంతి ఉద్యమం ద్వారా కీర్తి సంపాదించాడు. దక్షిణాసియాలో ప్రత్యర్థి దేశాలైన పాకిస్తాన్, భారత్ ల మధ్య శాంతి కోసం అనేక ప్రయత్నాలు చేశారు.

భారతదేశానికి స్వాతంత్రం రాక మునుపు బొంబాయి రాష్ట్రానికి Home Minister అయ్యాడు. హోం మంత్రిగా దేశాయ్, సినిమాలు, థియేటర్ ప్రొడక్షన్లలో నటిస్తున్న పాత్రల అసభ్యకర సన్నివేశాలను చట్ట పరంగా బహిష్కరించాడు. తరువాత 1952 లో బొంబాయి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాడు.

జవహర్ లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో కేంద్ర కేబినెట్లో Home Minister బాధ్యతలు చేపట్టాడు. కాంగ్రెస్ పార్టీలో జాతీయ నాయకుడైనా ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ తోను అతని సహచరులతోను విభేదాలుండేవి. నెహ్రూ వయస్సురీత్యా ఆరోగ్యం క్షీణించడంతో ప్రధానమంత్రి పదవికి ప్రధాన పోటీదారుడయ్యాడు. 1964 లో నెహ్రూ మరణాంతరము తను ప్రధానమంత్రి రేసులో ఉన్నా నెహ్రూ అనుచరుడు లాల్ బహాదూర్ శాస్త్రి ప్రధానమంత్రిగా ఎన్నుకోబడ్డాడు. 18 నెలల తరువాత 1966ల ప్రారంభంలో ఊహించని విధంగా లాల్ బహాదూర్ శాస్త్రి తాష్కెంట్ లో మరణించిన తదుపరి మొరార్జీ దేశాయ్ అగ్రస్థానంలో ఉన్న నాయకునిగా ప్రధాని రేసులో ఉన్నాడు. అయినప్పటికీ నెహ్రూ కుమార్తె ఇందిరా గాంధీతో నెగ్గలేక పోయాడు. దేశాయ్ ఇందిరాగాంధీ ప్రభుత్వంలో ఉప ప్రధానమంత్రిగా సేవలనందించాడు. అతను భారత హోం మంత్రిగా 1969 వరకు కొనసాగాడు. తరువాత ఆర్థిక శాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. ఆ కాలంలో ఇందిరా గాంధీ 14 పెద్ద బ్యాంకుల జాతీయకరణ జరిగింది. ఈ కారణంగా అతను ఇందిరా గాంధీ కేబినెట్ కు రాజీనామా చేసాడు. 1975–77లో అత్యవసర పరిస్థితి సమయంలో భారీ అణిచివేతలో భాగంగా దేశాయ్, ఇతర ప్రతిపక్ష నేతలను ఇందిరా గాంధీ ప్రభుత్వం జైలు శిక్ష విధించింది.

ఇందిరా గాంధీ 1977 మార్చి 21వ తేదీ అత్యవసర పరిస్థితి పసంహరించుకోవడానికి నిర్ణయించుకున్న తరువాత, జరిగిన సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. జనతాపార్టీ దాని మిత్రపక్షాలు మెజారిటీ సాధించాయి. మొరార్జీ దేశాయి ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టాడు.

1979లో రాజ్ నారాయణ్, చరణ్ సింగ్ లు జనతాపార్టీ నుండి వైదొలగారు. దేశాయ్ ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి, రాజకీయాల నుండి పదవీవిరమణ పొందాలని ఒత్తిడి తేవడంతో ప్రధాని పదవి నుంచి వైదొలిగారు. మొరార్జీ దేశాయ్ జనతాపార్టీకి 1980 సార్వత్రిక ఎన్నికలలో సీనియర్ రాజకీయ నాయకుడిగా ప్రచారం చేశాడు, కాని ఎన్నికలో పోటీ చేయలేదు. పదవీ విరమణ తరువాత అతను ముంబైలో నివసించి తన 99వ యేట 1995 ఏప్రిల్ 10 న మరణించాడు. అత్యధిక కాలం జీవించిన భారత ప్రధానిగా గుర్తింపు పొందాడు.



# రుక్మిణీదేవి అరండేల్

ఈమె 1904 సంవత్సరం, ఫిబ్రవరి29వతేదీన మధురైలో తమిళనాడునీలకంఠశాస్త్రి,శేషమ్మదంపతులకు జన్మించింది. కళలయందు కల ఆసక్తి వలన పెద్దలు నిర్ణయించిన బాల్య వివాహాన్ని చేసుకోవడానికి నిరాకరించింది. ఆతరువాత కర్ణాటక సంగీతం అభ్యసించడం ఆరంభించింది. తన ఏడవ సంవత్సరంలో తండ్రి పని చేసే దివ్య జ్ఞాన సమాజం (థియాసాఫికల్ సొసైటీ) లో చేరింది.

ఈమెతన అభిరుచులతో, ఆలోచనలతో ఏకీభవించిన ఆస్ట్రేలియా దేశీయుడైన అరండేల్ ను వివాహం చేసుకుంది. వివాహానంతరం ఈమె తన భర్తతో అనేక ప్రదేశాలను దర్శించే అవకాశం లభించింది. ఆమె తనకు సహజంగానే ఉన్న కళలయందున్న ఆసక్తిచేత అన్నాబావ్లే అనే రష్యా కళాకారిణి చేసిన బాలే నృత్యము పట్ల ఆకర్షితురాలై, ఆమె సహాయంతోనే ఆమె గురువైన కిళియోనర్టిని గురువుగా స్వీకరించి బాలే నృత్యాన్ని అభ్యసించింది. ఆపై అన్నాబావ్లే సలహా ననుసరించి తన భరతనాట్య శిక్షణకు కావసిన ప్రయత్నాలు ప్రారంభించింది. కాని ఆరంభంలో అనేక తిరస్కారాలను చవిచూసింది. ఆ రోజులలో స్త్రీలు నాట్యాన్ని అభ్యసించడం అవమానంగా భావించడం చేత ఆరంభంలో అనేక విమర్శలు ఎదుర్కొన్నా, ఆమె తన పట్టు విడవకుండా మీనాక్షి సుందరం పిళ్ళై దగ్గర శిష్యరికం చేసి భరతనాట్యంలో ప్రావీణ్యం సంపాదించింది.

తమిళనాడుచెన్నైలోకళాక్షేత్ర  నాట్యపాఠశాలవ్యవస్థాపకురాలు. ఆమె స్వయంగా నృత్య కళాకారిణి. కళలయందు ఆమెకున్న మక్కువ ఆమెను కర్ణాటక సంగీతం, బాలే, భరతనాట్యాలలో ప్రావీణ్యం సంపాదించేలాచేశాయి.ఆమె భరత
నాట్యం శిక్షణ కొరకు పాఠశాల స్థాపించి భరతనాట్యం ప్రాచుర్యము, గౌరవము ఇనుమడింప చేసింది. ఆమె ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ఈ ప్రయత్నాన్ని విజయ వంతం చేసింది.

ఈ పాఠశాలలో నాట్యమే కాక సంగీతమూ నేర్పుతారు. అందమైన తోటలు, తామర కొలనులు, సంప్రదాయమైన కట్టడాలు ఈ పాఠశాలను నాట్య దేవాలయంగా చేశాయి. అడుగడుగునా ఆమె కృషి, అభిరుచి ప్రతిబింబిస్తూ ఈ పాఠశాల నాట్య రంగానికి ఎనలేని కృషి చేస్తూ ఉంది. ఈ పాఠశాలకు ఆమె చేసిన సేవ ఆమెను చిరకాలం గుర్తుంచుకునేలా చేసింది.

1952 ఏప్రిల్‌లో రుక్మిణీదేవి రాజ్యసభ సభ్యురాలిగా నియమితురాలైంది. ఈమె రెండు పర్యాయములు రాజ్యసభ సభ్యురాలిగా పనిచేసింది. జంతు సంక్షేమం కోసం పాటుపడిన రుక్మిణీదేవి రాజ్యసభలో ఉన్న సమయంలో జంతువులపై కౄరత్వ నిరోధ బిల్లు (1960) తీసుకురావటంలోను, జంతు సంక్షేమ బోర్డు స్థాపనలోనూ గణనీయమైన పాత్ర పోషించింది. రాజ్యసభలో ఈ బిల్లును ప్రవేశపెడుతూ ఈమె చేసిన ప్రసంగం సభను కదిలించింది. ఆ ప్రసంగం విని చలించిన అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, ఆమె అభిప్రాయాలతో ఏకీభవించి, 'ఈ విషయమై ప్రభుత్వమే ఒక పరిపూర్ణ చట్టం చేస్తుందని హామీ ఇచ్చి, ఆమె ప్రవేశపెట్టిన బిల్లును వెనక్కి తీసుకోమ'ని కోరాడు.రుక్మిణీదేవి తీసుకున్న ఈ చొరవే, ఆ తరువాత ప్రభుత్వం నిరోధ చట్టం చేయటానికి దారితీసింది. రుక్మిణీదేవి జంతు సంక్షేమం కొరకై అనేక జీవకారుణ్య మరియు మానవతావాద సంస్థలతో పనిచేసింది.

రుక్మిణీదేవి సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం "పద్మభూషణ్" తోను, శాంతినికేతన్ "దేశికోత్తమ" బిరుదుతోను ఆమెను సత్కరించాయి. భరతనాట్యానికి గుర్తింపు, గౌరవాన్ని కలిగించి, దానిలోని దైవీక తత్వాన్ని ప్రపంచానికి చాటిన ఘనతలో రుక్మిణీదేవి అరండేల్ కు ప్రధాన పాత్ర ఉంది. కళాక్షేత్ర విద్యార్థులు అనేకమంది నేడు వివిధ రంగాలలో ప్రకాశిస్తున్నారు.

Kalakshetra Institute stands testimony to her dream of creating a space, where the essence of Indian thought would find expression through artistic education. An Institution she established with a vision of imparting to the young, the true spirit of are, devoid of vulgarity and commercialism. Kalakshetra is an institution not merely for the development of art, it exists in order that youth may be educated, not to become artists alone, but to have right attitude to life, the right attitude to art, in order that they may be of great service to the nation.
1977లో మొరార్జీదేశాయ్ ప్రధానమంత్రిగా ఉన్నపుడు, రుక్మిణీదేవిని భారత రాష్ట్రపతి అభ్యర్థిత్వానికి పరిశీలించాడు.అయితే ఆ ప్రతిపాదనను ఆమె తిరస్కరించడంతో అది ముందుకు సాగలేదు. రుక్మిణీదేవి 24 ఫిబ్రవరి 1986 లో స్వర్గస్తులయ్యారు.

❖❖❖❖❖




❖❖❖❖❖



❖❖❖❖❖

# కవిత్వంలో హాస్యం – ఆ పోదురూ మరీ బడాయి

-వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్, టెక్సస్

ప్రతీ ఏడూ ఉగాది సమయంలో కొంతమంది కవులకి నిద్ర మెలుకువ వస్తుంది. రాగానే ఎక్కడెక్కడ కవి సమ్మేళనాలు జరుగుతున్నాయా అని దుర్భిణీ వేసి, వెతికేసి అర్జంటుగా అరడజను ఉగాది కవిత్వాలు అల్లేసి, ఆయా సభల్లో పట్టు పంచెలు కట్టుకుని చదివేసి మళ్ళీ ఇంటి కొచ్చి నిద్ర పోతారు..ఎందుకంటే సబ్జెక్ట్ పురాణ కాలం నుంచీ ప్రచారంలో ఉంది కాబట్టి అది ఒక కారణం అయితే పాత సంవత్సరం పేరు మార్చేసి కొత్త సంవత్సరం పేరు పెట్టేసి ఒకే ఒక్క ఉగాది కవిత్వాన్ని పదేళ్ళు రిసైకిల్ చేసేసుకునే అవకాశం ఉండడం ప్రధాన కారణం. ఈ జాతి పడి కట్టు కవులు ప్రతీ పండగకీ కవిత్వం రాస్తారు. ఈ జాతి పది కట్టు కవులు ప్రతీ పండగకీ కవిత్వం రాస్తారు. పండగలకి మధ్య వాళ్ళ బుర్ర పనిచెయ్యదు. "కవిత వ్రాయ లేడు, కవిత చదువ లేడు, వేపకాయంత వెట్టి లేక" అన్నాడు నాలా కవిత్వం రాయలేని వాడు. "సరేలే, నీకూ, వాళ్ళకీ తేడా ఏమిటంటే నీకు ఎప్పుడూ బుర్ర పనిచెయ్యదు. లేకపోతే పాపం ఎప్పుడో ఒకప్పుడు కవిత్వం రాసుకునే వాళ్ళని ఎందుకు ఆడిపోసుకుంటావూ?' అంది మా క్వీన్ విక్టోరియా.

ఈ సోది అంతా ఇప్పుడు ఎందుకూ అంటే....ఆ మధ్య ఒక ఉగాదికి మా ఊళ్ళో ఉగాది కవి సమ్మేళనం నిర్వహిద్దాం అని కొందరు అనగానే నాకు భయం వేసింది...పాత కవితలే మళ్ళీ వినాలేమో అని. అంచేత మెల్లిగా ఓ వ్యూహం పన్ని, దాన్ని సాహిత్య సమ్మేళనంలా మార్చేసి మిగతా విషయాలు కూడా మాట్లాడుకునే ఏర్పాటు చేసుకున్నాం. ఇందులో "కవిత్వంలో హాస్యం" అనే అంశం మీద ఇంకెవరూ దొరకనట్టు నన్నే మాట్లాడమన్నారు. "అట్బే అన్ని రసాలలోకీ మొట్టమొదటిది, కవులందరూ నానా అవస్థా పడి ప్రబంధాలు రాసి పారేసినదీ శృంగార రసం కదా....దాని మీద నేను మాట్లాడితే ఎలా ఉంటుందీ?" అని టాపిక్ మార్చబోయాను. ""వద్దులే..ఆ రసం, సాంబారూ గురించి నువ్వు నానా చెత్తా వాగితే చంపేస్తాను" అంది నిట్టూరుస్తూ మా క్వీన్ విక్టోరియా. ఈ వాక్యం బాగానే ఉంది కానీ ఆ నిట్టూర్పు ఎందుకో నాకు అర్థం అవక పోయినా ఆ వార్నింగ్ పవర్ మనకి తెలుసు కాబట్టి కవిత్వంలో హాస్యం గురించి మాట్లాడడానికి ఒప్పేసుకున్నాను. ఎందుకైనా మంచిది అని వెంటనే ఇంటా బయటా పంచాంగం కూడా చూసుకున్నాను. నేమాని వారిది చూసినా, పిడపర్తి వారిది చూసినా, గూగుల్ వారి దాంట్లో ఉన్న డజను పంచాంగాలు చూసినా....అందరిదీ ఒకటే మాట...ఈ ఏడు మన జాతకం ఇలా తగలడింది:

కవిత్వం గుండు సున్నా - హాస్యం అర సున్నా

రాజపూజ్యం – పూజ్యం, అవమానం – అఖండం (ఇది ఇంటా బయటా కూడా అన్వయించును)

ఆదాయం – దివాళాలో తీస్తున్న సోషల్ సెక్యూరిటీ, వ్యయం – పెరుగుతున్న అమెరికా అప్పు

ట్రంపు మళ్ళీ నెగ్గితే – కాకినాడకి డిపోర్టేషన్. ఓడితే – స్త్రీల వలన కలిగే ఇబ్బందులు

ఆ విధంగా మనకి గ్రహ బలం లేదు అని తెలిసి పోయింది కాబట్టి, అక్కడా ఇక్కడా నాలుగు హాస్యం పద్యాలు కాపీ కొట్టి పబ్బం గడిపేద్దాం అనుకుని పాత కాగితాలు, పత్రికలూ తిరగేస్తే కొన్ని మంచివి దొరికాయి. కవిత్వంలో హాస్యం అనగానే శ్రీనాధుడి చాటువులు, కాఫీ దండకాలు, శ్రీశ్రీ గారి సిరి సిరి మువ్వలు, ఆరుద్ర కూనలమ్మ పదాలు...ఇలా పదే పదే వినేవే. అలాగే అవధానాలలో హాస్యానికి అనువైన దత్త పది, సమస్యా పూరణం, పేరడీ కవితలు లాంటివి కూడా తెలిసినవే. ఇక సినిమా పాటలని కవిత్వం అనవచ్చునా అనే ప్రశ్న ఎప్పుడూ ఉన్నదే. అంచేత ఇలాంటి వాటి జోలికి వెళ్ళకుండా ఒకటో రెండో ఇతర కవితలు ప్రస్తావిస్తాను. ఉదాహరణకి నాదెళ్ళ వెంకట నృసింహ కవి అనే ఆయన హాస్యంగా కాదు కానీ ఉన్నమాట ఇలా చెప్పారు.

వేదాంత సారంబు వేదాంతుడెరుగును

తమ్మి పూసారంబు తుమ్మెదెరుగు

భక్ష్యాల సారంబు బాపడెరుంగును

ఆజ్యంబులో సారమగ్నియెరుగు

మాటల సారంబు మంత్రులెరుంగును

పాలలో సారంబు బాలుడెరుగును

విద్యల సారంబు విద్వాంసుడెరుగును

సంగీత సారంబు సరసులెరుగు

కసవులోనున్న సారంబు పశువెరుంగు

చద్దికూటిలో సారంబు చాకలెరుగు

విడెములోనున్న సారంబు విటుడెరుంగు

హాస్యమునమున్న సారంబు నందరెరుగు

ఈ రోజుల్లో అయితే "వెకిలి చేష్టల హాస్యంబు టీవీల కెరుగు" అని చెప్పుకోవాలి.

అప్పుడప్పుడు ఏడుపులో కూడా చిరు హాస్య కవిత్వం పుట్టుకొస్తుంది. ఓ సారి ఓ కవి గారు ఎక్కడో పెళ్ళికి వెళ్లి "నేను కవిని" అని చెప్పుకున్నాట్ట. ఎవరూ ఆయన ఏడుపు పట్టించుకోక పోతే ఈ పెళ్లి అసలు ఏడుపు గొట్టు పెళ్లి అని ఇలా పద్యం చెప్పాడుట...

సంభావనేదంచు సకల బ్రాహ్మణులేడ్వ

తాంబూల మేదంచు తరుణు లేడ్వ

బాజాభజంత్రీలు బత్తెంబునకునేడ్వ

పప్పు కూటికి బాపడేడ్వ

పెండ్లి పేరంటాండ్ల పెను రంకులకు నేడ్వ

కుర్రవాండ్రందరు పేకాటకేడ్వ

పెద్ద మగండని పెండ్లి కూతురు ఏడ్వ

పిల్ల చిన్నదటంచు పెనిమిటేడ్వ

వచ్చిన చుట్టాలు ఫలహారముల కేడ్వ

ముత్తైదువు లందరు బొట్టుకేడ్వ

చేసేనీ పెండ్లి దేవరశెట్టి రాయుడేడ్వ

ఒకావిడ భర్త మంచి పహిల్వాన్ అని ఊళ్ళో వాళ్ళు తెగ పొగుడుతూ ఉంటే పాపం ఇలా పద్యం రాసుకుని భోరుమంటోంది..అవును మరి....ఎవరి బాధ వారిదే..

కండరాలు పెంచి దండీలు బస్కీలు

తేసె తీసె అతడు దినదినమ్ము
పక్క మీద చేరు భార్య మేల్కొని యుండ
అతడు నిదుర వోవు అలసి సొలసి

ఇలా ప్రాచీన, ఆధునిక సాహిత్యాలలో హాస్యం, వ్యంగ్యం అక్కడా అక్కడా కనపడతాయి కానీ కవిత్వంలో మన కవులు శృంగారానికి ఇచ్చినంత ప్రాముఖ్యత హాస్యానికి ఇవ్వ లేదు. బహుశా "శృంగారం చెయ్యడం రాయడం సులభం, హాస్యం రాయడం చెయ్యడం అంత వీజీ కాదేమో. ఏమో! కొంత మందికి కోపం రావచ్చును కానీ తెలుగు సాహిత్యంలో హాస్యానికి ప్రాధాన్యత ఎక్కువ అవడానికి ఆంగ్ల సాహిత్య ప్రభావం చాలానే ఉంది. హాస్య కావ్యాలు చాలా మటుకు అధిక్షేప కావ్యాలే!

అన్నట్టు ఆ మధ్య సుమతీ శతకం లో ఓ పద్యం చదివాను..
ఎప్పటికెయ్యది ప్రస్తుతం
మప్పటికా టాకు టాకి అన్యుల
మనముల్ గర్షింపక తా హర్షక
ఎస్కేపై తిరుగు వాడు లక్కుర సుమతీ!
భలేగా ఉంది కదూ...........

కవిత్వం కాక పోయినా అప్పుడప్పుడు చిన్న వాక్యాలలో వ్యంగ్యం భలే ధ్వనిస్తుంది. నేను ఎప్పుడో విన్న ఈ క్రింది వాక్యాలు చూడండి..

"ఒక నాడు నా దేశం
ఒప్పుల కుప్ప ఒయ్యారి భామ
ఈ నాడు నా దేశం
అప్పుల కుప్ప అయ్యో రామ"
"నా దేశానికి అర్థరాత్రి స్వరాజ్యం వచ్చింది
కానీ
ఇంకా తెల్లవార లేదు"
"చిన్నప్పుడు
ఒత్తులు సరిగ్గా పలక లేదు
ఫరవా లేదు
టి. వి. యాంకర్ కావచ్చు"

అసలు ముక్తాయింపు ఏమిటంటే తీరా నేను ఈ సమాచారం అంతా తయారు చేసుకున్నాక మా ఉగాది సాహిత్య సమ్మేళనంలో "సమయం సరిపోతుందో లేదో" అని మా నిర్వాహకం వాళ్ళు నసుగుతూ ఉంటే "ఇప్పటికైనా అర్థం అయిందా మొగుడూ...నీ స్పీచ్ కేన్సిల్ చేసేశాం అని వాళ్ళు నీకు చెప్పకనే చెప్పుచుంటిరి. గమనించితివా? పెద్ద వక్త లాగా వేసుకున్న ఆ పట్టు కుర్తా, కండువా తీసి పారేసి గళ్ళ చొక్కా వేసుకో చాలు. అలా అని నిక్కరు వేసుకుంటే చంపేస్తాను" అని రెండో సారి అదే వార్నింగ్ ఇచ్చింది మా క్వీన్ విక్టోరియా...

❖❖❖❖❖



**Dr. Murali Thiruvengadam**
MBBS, FRACGP

Principal GP, Conjoint Lecturer
Western Sydney University

Fluent in:
Hindi, Tamil, Telugu, Malayalam

RRMC RAILWAY ROAD MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE

P: (02)88891383 | F: (02)86254326

# Bulk Billing

OPEN 7 DAYS

New Medical Centre at
## Quakers Hill

Mon - Fri: 8.00am - 8.30pm
Sat: 8.00am - 6.00pm
Sun: 8.00am - 12.00pm

G02 / 25 Railway Road
Quakers Hill, NSW-2763

88891383
Fax: 86254326

www.railwayroadmedical.com.au

**INDAUS Celebrating 15 years of excellence**

We Provide Services Related To:

- General Skilled Migration Visas
- Family Visas
- Employer Based - Skilled Visas
- Long Term Business Visas
- Visitor Visas
- Student Services and Visas
- MRT - Migration Review Tribunal

**INDAUS IMMIGRATION**

Home to all your migration needs...

**You enroll for professional year through us and we do 485 Visa for FREE**

**Good Scholarships & discounts for professional year program**

**Want to Know More Call Sree on 0416 799 306**

**What we do for Students**

**Student Visa Extensions**

**University & Course Change**

**Temporary Visas ( Post Study Work)**

*Sydney (Branch Office)*

Strathfield Plaza
Suite 7, Level 7, 11 The Boulevard
Strathfield NSW - 2135

*Melbourne (HQ)*

Suite 14, Level 11
401 Docklands Drive
Docklands VIC 3008

*Hyderabad, India*

Office
F.No. 303, Star G.B.R P.R.K. Enclave,
Dharam Karam Road, Ameerpet,
Hyderabad 500016 INDIA

Phone: +91 72070 44933

www.indausimmigration.com **Call 1300 699 306** info@indausimmigration.com

# వాహిని పాఠకుల స్పందన

సంపాదకులకు,

జై తెలుగుతల్లి. మీరు పంపిన వాహిని ఫిబ్రవరి సంచిక చూసాను. ప్రతిపేజిలోను మీ అవిరళకృషి కనిపించింది. సంచికను సర్వాంగసుందరంగా ముస్తాబు చేసారు. సంపాదకీయం మీ ప్రతిభకు గీటురాయిగా నిలిచింది. మహానుభావులు, కీ.శే.గండికోట విశ్వనాథం గారి విశ్వేశ్వరస్తుతి భక్తిభావప్రేరకంగా వున్నది. జొన్నవిత్తుల వారి కవిత బాగుంది. ఆలూరి పార్థసారధి గారి కథ "ఈ జన్మ నాకొద్దు" గుండెలు బరువెక్కించేలా వున్నది. విజయ గారి కథ "దూరపుకొండలు నునుపు" సందేశాత్మకంగా వున్నది. శ్రీదేవిగారి కథ "అమ్మమ్మ చెప్పిన కథ" ముగింపు గుండెకు గుచ్చుకుంది. ఛాయావాదంలో వ్రాసిన శ్రీమతి జయరవిచంద్ర గారి కవిత "ఎర్రరంగుపూలు" చాలా ఆవేదనను రగిల్చింది. మల్లికేశ్వరరావు గారి కథ "మూడుతరాల తోట" వాస్తవానికి దర్పణంగా వుంది. డా.పద్మ మల్లెల గారు తన వ్యాసంతో వీనులలో నాదామృతాన్ని చిలికారు. పాట నేర్చుకుందామా, పాడుకుందామా సంగీతం నేర్చుకోవాలనుకునే వారికి ఎంతో ఉపయోగకరంగా వుంది. బాలవాహినిలో శ్లోకానికి అర్థం కూడా ఇస్తే బాగుంటుందేమో ఆలోచించండి. Leap అంటే దూకడం. ఒకరోజు అదనంగా దూకుతుంది కనక దానిని లీప్ ఇయర్ అన్నారు. ఆ అదనపురోజుని మిగతా నెలలలో కాక ఫిబ్రవరిలోనే కలపడానికి కారణం అన్ని నెలలలోకి పాపం ఫిబ్రవరి బలహీనంగా పుట్టిన నెలతక్కువ పాపాయి కనుక.

మీరు పడుతున్న శ్రమకు విలువ కట్టలేము. మీ సంపాదకవర్గానికి శుభాభినందనలు.

భవదీయుడు,

పెయ్యేటి రంగారావు.

హైదరాబాద్,

భారతదేశం.

---

నిరంతర సాధన, అన్వేషణ మనిషికి నిజమైన సూత్రాలు... ఇవే మనను ముందుకు నడిపిస్తాయి అంటూ సంపాదకీయంలో విజయగారు చక్కగా సెలవిచ్చారు... ప్రకృతి వైపరీత్యం మానవాళిపై హాని, వీటన్నిటిని ఎదిరించే శక్తి, ఆధ్యాత్మిక ప్రార్థన వలనే సాధ్యమవుతుందని చక్కటి సలహా ఇచ్చారు...

భీష్ముడు ఒక్కడు క్షేమంగా ఉంటే తమ సైన్యం క్షేమంగా ఉంటుంది... భీష్ముడి పరాక్రమం గురించి పెయ్యేటి రంగారావుగారు భగవద్గీతలో చక్కగా వివరించారు...

ఓంకారంపై విశ్లేషణ బాగుంది... ఏ పూజైనా ఓంకారంతో మొదలవుతుంది... అలాంటి ఓంకారం ఎలా పుట్టిందో తెలియజేసిన తీరు బాగుంది...

ఆలూరి పార్థసారథిగారి 'ఈ జన్మ నాకొద్దు' చదువుతుంటే జీవితంలో వృద్ధాప్యం ఎంత నరకమో తలుచుకుంటే చాలా భయమేస్తుంది... వాస్తవాలను కనుల ముందు ఉంచారు...


'దూరపు కొండల నునుపులో' వారి సంస్కృతి నేర్చుకుంటున్నాము అంటూ విజయగారు అన్యాపదేశంగా చెప్పారు... ఒక్కో డాలరు సంపాదించటంలో ఉన్న కష్టం తెలియజేసారు... విజయం తనంతట తాను రాదు... అందులో ఎంతో కష్టముంటుంది.

'కళ్ళకు చత్వారం వచ్చి కళ్ళ జోడు పెట్టుకున్నంత మాత్రాన బాధ వస్తే, కన్నీళ్ళు కళ్ళకొస్తాయిగానీ, కళ్ళ జోడు కొస్తాయా' ఎంత చక్కగా ఉదహరించారు కదా... పెయ్యేటి శ్రీదేవిగారి 'అమ్మమ్మ చెప్పిన కథ' చాలా బాగుంది... ఎవరి గొప్పతనం వారిది అంటూ మంచి మెసేజ్ ఇచ్చారు...

'మూడు తరాల తోడులో' మల్లికేశ్వరరావుగారి పిల్లల్ని ఎలా పెంచుతున్నామో, వాళ్ళు ఏమి పోగుట్టుకుంటున్నారో బాగా వివరించారు...

లీపు సంవత్సరానికి ఇచ్చిన వివరణ బాగుంది... కథల ఎన్నికలో మంచి నైపుణ్యం చూపిస్తున్నారు... వెరసి 'వాహిని' ప్రతి నెల మనసు దోచుకునేలా ముస్తాబవుతోంది.

❖❖❖❖❖




❖❖❖❖❖



1

# యుగాది.

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి

శ్రీ...శ్రీ...శ్రీ...శ్రీ...విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణదేవరాయల వారికి జయహో...జయహో...జయహో...

శ్రీకృష్ణదేవరాయలవారు పట్టాభిషిక్తులైన శుభ సందర్భంలో ఆయనకి అందరూ జయ జయధ్వానాలు చేస్తున్నారు. ఆయన వచ్చే దారిలో భటులు తివాసీలు పరుస్తున్నారు. స్త్రీలు పూలు జల్లుతున్నారు. పండితులు ఆయనకి ఆశీర్వచనాలు పలుకుతున్నారు. కవులు అశువుగా కవితలల్లుతున్నారు. మరికొంతమంది స్త్రీలు మంగళహారతులు పాడుతున్నారు. మంగళవాయిద్యాలు మోగుతుండగా, జయజయ ధ్వానాల మధ్య ఠీవిగా దర్పంగా సింహాసనాన్ని అధిష్టించారు రాయలవారు. కొలువులో అందరూ ఎంతో ఆనందంగా వున్నారు.

ఒకరోజు రాయలవారు కొలువుదీరి ఆసీనులైన సమయంలో తన రాజ్యంలో ఎవరూ బాధలు పడరాదని, అలా బాధ పడినట్లు తెలిస్తే వారిని తమ వద్దకు హాజరు పరచమని మంత్రిగారికి చెప్పారు. వెంటనే అప్పాజీగారు ఎవరు ఎక్కడ బాధలు, కష్టాలు అనుభవిస్తున్నారో చూసి రమ్మని అన్ని మూలలకి వేగులను పంపారు.

ఈలోగా రామకృష్ణ అనే కవి 'ఉద్భటారాధ్య చరితం' అనే గ్రంథాన్ని రచించి, అందులోని కొన్ని పద్యాలను ఒక జమీందారుకి వినిపించాడు. ఆ జమీందారు ఆ పద్యాలలోని మాధుర్యాన్ని ఆస్వాదించలేక, వీధిలో జరిగే జానపద నృత్యం చేస్తున్న వాళ్ళ లొల్లాయి పదాలు ఆనందంగా వినసాగాడు. రామకృష్ణ బాధ పడ్డాడు.

ఒక చోట ఎవరో మేకని కాళికా అమ్మవారికి బలి ఇయ్యబోతుంటే చూసి ఆ దుశ్చర్యని ఆపాడు. దేశంలో జరిగే అన్యాయాలని, అక్రమాలని అరికట్టమని కాళికాదేవిని ప్రార్థించాడు.

కాళికామాత ప్రత్యక్షమై పాలు, పెరుగు వున్న రెండు వెండిగిన్నెలు ఇచ్చి, ఒకటి విజ్ఞానం, ఇంకొకటి ధనం అని చెప్పి, నీకేది కావాలో అది తాగమంది. తెనాలి రామకృష్ణ రెండూ తాగేసాడు.

అప్పుడు కాళికాదేవి కోపంగా చూసి, 'నువ్వు వికటకవిగా అయిపొమ్మని శపించింది.

రామకృష్ణ బాధపడి, 'తల్లీ! వరమిచ్చిన నోటితోనే శపిస్తున్నావా?' అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

అప్పుడు రామకృష్ణని అనునయిస్తూ కాళికాదేవి, 'కన్నతల్లి నోటి నించి వచ్చే తిట్లు కూడా బిడ్డలకి దీవెనలే అవుతాయి నాయనా. అటువంటిది నా నోటినించి శాపం వస్తుందని ఎల్లా అనుకున్నావు? నేను కావాలనే నీకు ఈ అపూర్వ వరాన్నిచ్చాను. చరిత్రలో మొదటి, చివరి వికటకవివి నువ్వే అవుతావు. నీ సమయస్ఫూర్తితోను, హాస్యప్రియత్వంతోను అపూర్వమైన, విలక్షణమైన కవిత్వం చెబుతూ అందరి మన్ననలూ పొందుతావు. తెలుగు సాహిత్యాకాశంలో నువ్వు ధృవతారవై నిలుస్తావు.' అంటూ అంతర్థానమైంది.

ఇదంతా ఒంటరిగా ఒకమూల కూచుని ఏడుస్తున్న ఒక పదేళ్ళ అమ్మాయి చూసింది. 'అమ్మా, కాళికామాతా! ఎందుకమ్మా నన్ను పుట్టించావు?.' అంటూ వెక్కి వెక్కి ఏడవసాగింది.

## 2

కాళికాదేవి ప్రత్యక్షమై, 'చిట్టితల్లీ! ఎందుకమ్మా ఏడుస్తున్నావు? ఇంత చిన్న వయసులో నీకేం కష్టమొచ్చిందమ్మా?' అంటూ బుజ్జగించి అడిగింది.

'అమ్మా, కాళికామాతా! నాకు అమ్మ లేదు. సవతితల్లి సరిగా పని చేయడంలేదని తిడుతుంది, కొడుతుంది. నేనేమడిగినా ఇవ్వదు. నాన్న పట్టించుకోడు. నన్ను అందరూ అందంగా వున్నావంటే, కనీసం నేనెలా వున్నానో చూసుకోటానికి అద్దం కూడా లేనప్పుడు ఈ జన్మ వ్యర్థం. సవతి అమ్మని అడిగాను. నా మొహం ఎలా వుంటుందో అద్దంలో చూసుకోవాలని ఆశతో అద్దం ఇమ్మని ప్రాధేయపడి అడిగాను. కసిరి కొట్టింది. మాది పేద కుటుంబం. నాన్న పౌరోహిత్యం చేస్తాడు. ఇంటెడు చాకిరీ నా చేతే చేయించుకుంటున్నా, నేను వాళ్ళకి బరువైపోయాను. నా అవసరం లేనప్పుడు నేనెందుకమ్మా బతకాలి? నాకు చచ్చిపోవాలనుంది.'

'అలా అనకమ్మా. నేను నీకు అమ్మనే. నీకు బాధ కలిగినప్పుడల్లా నన్ను తలుచుకో. నీకు అంతా మంచే జరుగుతుంది. ఇదిగో, ఈ అద్దం నీ దగ్గర వుంచుకో. నీ అందం ఇందులో ఎంతో మనోహరంగా కనిపిస్తుంది. కాని ఈ అద్దంలో వేరే వాళ్ళు చూసుకుంటే వికృతంగా కనిపిస్తారు. నువ్వు బతకడం వ్యర్థమని అనుకోకు. ముందర నీ అవసరం చాలా వుంది. నిన్నందరూ ఆరాధిస్తారు. ఇదిగో, ఈ అమృతఫలం తీసుకో. దీన్ని తింటే నువ్వు నిండు నూరేళ్ళు చాలా ఆనందంగా, సంతోషంగా బతుకుతావు. ఐదు తరాలదాకా, ఐదు వందల ఏళ్ళు ఐదు జన్మలు ఎత్తుతావు. ప్రతి జన్మలోను వంద సంవత్సరాలు బతుకుతావు. ఎప్పుడైతే మనిషి మేధస్సు పెరిగి, ఆడంబరాలు ఎక్కువై, అన్యాయాలకు, అక్రమాలకు పాల్పడతాడో, ఎప్పుడైతే దేశం అల్లకల్లోలమై పోతుందో, అప్పుడు ఆ జన్మలో చాలా చిన్న వయసులో మరణిస్తావు. ఇంక నీకు జన్మ వుండదు. కాని ప్రతి జన్మలోను ఈ కాలం నాటి విజయనగర సామ్రాజ్యానికి సంబంధించిన ప్రతి అంశము నీకు గుర్తుంటుంది. పూర్వజన్మ జ్ఞానం నీకు లభిస్తుంది. మిగతా జన్మలలో విషయాలు మాత్రం అంతగా గుర్తుండవు. ఇదిగో, ఈ అమృత ఫలం తిను.' అంటూ దేవి అంతర్ధానమైంది.

ఆ పాప దేవి ఇచ్చిన అమృతఫలం తింది. ఆనందంగా తన రూపం అద్దంలో చూసుకునేలోగా మంత్రిగారు పంపిన వేగులు ఎవరు బాధ పడుతున్నారో అన్ని మూలలా వెతుకుతూ, పదేళ్ళ పాప మాలతి ఒంటరిగా ఏడుస్తుండడం చూసారు. ఆమెకి కాళికామాత ప్రత్యక్షమవడం, వరం ఇవ్వడం వాళ్ళకి కనపడలేదు. ఆ పాపని సముదాయించి రాజుగారి వద్దకు తీసికెళ్ళారు. 'నీ బాధేమిటో చెప్పు తల్లీ' అని రాజుగారు అడిగేసరికి ఆమె తన బాధ చెప్పుకుంది.

'నీకే లోటూ రాదు. నువ్వు మా అంత:పురంలోనే వుండు. నీ పేరేమిటి?'

'మాలతి.'

'ఎంతో అందంగా వున్నావు. నిన్ను ప్రశాంతి అని పిలుస్తాను. నీకు సమ్మతమేగా? ఇక నుంచి మా కొలువులోనే నువ్వు ప్రశాంతంగా వుండు. నీకిక్కడ ఏ లోటూ రాదు. నువ్వు మళ్ళీ నీ సవతితల్లి దగ్గరకి వెళ్ళక్కర లేదు. మంత్రిగారూ! రాణిగారి పరిచారికలని పిలిచి ఈ చిన్నారికి కొత్త బట్టలు వేసి, స్వర్ణాభరణాలు ధరింపచేసి ముస్తాబు చేయించండి.'

'అలాగే మహాప్రభూ!'

'ఆ... ఈ సౌందర్యరాశికి ఆమె అందాన్ని పెద్ద అద్దంలో చూపెట్టి, మంచి భోజనం పెట్టి, తరవాత మా కొలువుకి తీసుకురండి.'

ఇంతలో రాజదర్బారు లోకి ఒక కవి ప్రవేశించి తను చెప్పబోయే పద్యానికి ఎవరూ అర్థం చెప్పలేరని ఇలా చదివాడు.

'రాజనందన రాజ, రాజాత్పటుల పాటి తలప నన్నయకౌను ధరణిపతికి, భావ భవభోగ సత్కళాభావములను, భవ భవ భోగ భావ భవభోగ సత్కళాభావములను....' అంటుండగా రామకృష్ణ కలగజేసుకుని భావ భవభోగ సత్కళా భావములను. ఇంతేగా? ముందు ఈ పద్యానికి అర్థం చెప్పండి, అంటూ ఆయన గర్వం అణచడానికి ఈ పద్యం ఎత్తుకున్నాడు.

'మేక తోకకు మేక తోక మేకకు తోక మేకతోక మేక మెక మేక తోకా మేక తోక మేక తోక మేకకు తోక మేక తోక మేక మెకతోక తోకా మేక మేక మెక తోక మేకా తోక.'

రామకృష్ణ చదివిన ఈ హాస్యపు పద్యానికి సభలోని వారందరూ పగలబడి నవ్వారు.

అది విన్న ప్రశాంతికి కూడా నవ్వాగలేదు.

********************

'అహ....అహహహ.....అహ.....అహ...అహహహహ...అహహ...'

'ఏమిటే లావణ్యా! అంతగా పగలబడి నవ్వుతున్నావు? టి.వి.లో వచ్చే ఆ సీరియల్‌లో అంత నవ్వొచ్చే దృశ్యమేం లేదే, హింస తప్ప?' అంటూ వంటగదిలోంచి గరిటెతో వచ్చింది లావణ్య తల్లి మహాదేవి.

లావణ్య సమాధానం చెప్పకుండా ఇంకా నవ్వుతూనే వుంది.

'ఏమిటే, మేకతోక తోకా మేక అంటూ ఏమిటేమిటో గందరగోళంగా మాట్లాడుతున్నావు. ఏమైందే నీకు? అడిగితే మౌనంగా కూచుంటావా?

'ఔనమ్మా. ఇంకా బావ బవ బోగ బవ బవ బోగ బావ అని కూడా ఏంటేంటో అందే అమ్మా.' అన్నాడు పధ్నాలుగేళ్ళ కొడుకు రవి.

'బావ బోగ కాదన్నయ్యా. ఒత్తులు పెట్టాలి. భావ భవ భోగ సత్కళాభావములను. తెలుగు సరిగ్గా మాట్లాడాలన్నయ్యా.'

'సరి, సరి! మీ అన్నా చెల్లెళ్ళు తరవాత వాదులాడుకుందురుగాని. ఎల్లుండి నీ పుట్టిన రోజు. ఫంక్షను చాలా గ్రాండుగా జరగాలి. ఇవాళ షాపింగ్‌కెడదాం. డ్రస్సులు, నగలు కొనుక్కుందూ గాని.' అంది తొమ్మిదేళ్ళ కూతురు లావణ్యాతో.

'అమ్మా! ఇంక నాకు పుట్టిన రోజులు చెయ్యొద్దమ్మా.' అంది లావణ్య.

లావణ్యకి శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి విషయాలన్నీ గుర్తుకొచ్చాయి. అష్టదిగ్గజాలు ఆలపించే కవితాగానాలు, రామకృష్ణ హాస్యంగా చెప్పిన 'మేక తోకకు మేక' అన్న పద్యం గుర్తుకు వచ్చి నవ్వుకుంది. తను ఐదో తరంలో, ఐదో జన్మలో వున్నట్లు అర్థమైంది. తనకి నాలుగు జన్మల క్రితం కాళికామాత చెప్పిన మాటలన్నీ గుర్తుకొస్తున్నాయి. నాలుగు వందల ఏళ్ళ క్రితం సంగతులన్నీ మర్చిపోలేక పోతోంది.

లావణ్య ఇప్పుడు గొప్పింటి పిల్ల. ఆ ఇంట్లో అందరూ లావణ్యని మహారాణిలా చూస్తారు. ఆమె పేరుకు తగ్గట్లు గానే ఎంతో అందంగా వుంటుంది. రేపు జరగబోయే పుట్టినరోజు ఫంక్షనుకి బంధువులందరూ వచ్చారు. ప్రతి ఏటా ఆమె పుట్టిన రోజు చాలా వైభవంగా చేస్తారు.

ఆ పిల్ల తాతగారు లావణ్య చదివిన 'భావ భవ భోగ సత్కళాభావములను' అని, ఇంకా 'మేక తోకకు మేక' అన్న పద్యాన్ని విని చాలా ఆశ్చర్యపోయారు. ఈ పిల్లకి ఈ పద్యం ఎలా తెలిసిందా అని అనుకున్నారు. ఆయనకి పిల్లలంటే చాలా ఇష్టం. బంధువుల పిల్లలకి అందరికి చదువు చెప్పటం, తెలుగు భాష నేర్పడం, లెక్కలు చెప్పడం - ఇలా సత్కాలక్షేపం చేస్తుంటారు డెభ్భయి ఏళ్ళ వయసులో.

ఆ రోజు పిల్లలందరికి పద్యాల పోటీలు, కథల, వక్తృత్వ పోటీలు పెట్టారు. బాగా చెప్పిన వాళ్ళకి ప్రైజులు కూడా పెట్టారు. తాతగారంటే పిల్లలకి ఎంతో ఇష్టం.

'ఇదిగో పిల్లలూ! మీకు ఇవాళ కొత్తగా ఒక ఆట చెబుతాను. ఇవిగో, ఈ చీటీలు ఈ బల్ల మీద పోస్తున్నాను. ఒక్కొక్కళ్ళే వరసగా వచ్చి, ఒక్కొక్క చీటీ తీసుకుని, ఎవరి చీటీలో ఏం రాసుందో చదివి దాని ప్రకారం చెయ్యాలి. సరేనా?'

అందరూ ఆ ప్రకారమే తమకి తోచిన వ్యాసాలు, పద్యాలు చెప్పారు. కొందరికి వచ్చిన చీటీల్లో కోతిలా గంతులు వెయ్యమని, పాటలు పాడమని వుంటే అల్లాగే గంతులు వేసారు, పాటలు పాడారు. పిల్లలందరికీ ఈ ఆట నచ్చింది.

'చాలా బాగుంది తాతగారూ, ఈ ఆట.' అన్నారు.

కాని లావణ్య ఏమీ చెయ్యకుండా వుంటే, 'లావణ్యా! నువ్వేమీ చెప్పలేదేమిటి?' అన్నారు.

'తాతయ్యా! నాకు చీటీ రాలేదు. అందరూ తీసేసుకున్నారు.' అంది.

'అయ్యో, అలాగా? ఐతే నువ్వొక పద్యం పాడి, ఏమన్నా టాపిక్ గురించి క్లుప్తంగా చెప్పు.' అన్నారు.

'ముందర పద్యం చెప్పనా, ఉపన్యాసం చెప్పనా తాతయ్యా?' అంది లావణ్య.

'నీ ఇష్టం తల్లీ. ఎలా ఐనా ఫరవాలేదు.'

'శ్రీకృష్ణదేవరాయలకు కృష్ణాష్టమి నాడు క్రీ.శ.1509లో పట్టాభిషేకం జరిగింది. ఆయన తెలుగువారికి, కన్నడిగులకు, తుళులకు అభిమాన ప్రభువు. ఆయనకు 'కన్నడ రాజ్య రమా రమణ', 'మూరు రాయల గండ', 'ఆంధ్రభోజుడు' అన్న బిరుదులు వున్నాయి. ఆయన తలిదండ్రుల పేర్లు నాగలాదేవి, తుళువ నరస నాయకుడు. వీర నరసింహరాయల తర్వాత ఆయన సింహాసనాన్ని అధిరోహించాడు. ఆయనది మన తాతయ్య లాగే మీడియం హైట్.'

ఆ మాటకి తాతయ్యతో సహా అందరూ ఆశ్చర్యపోయారు చూసినట్టు, తెలిసున్నట్టు చెప్తోందేమిటా అని!

'ఆయన నిర్దయగా చట్టాలని అమలు చేసేవారు. కవితాగోష్టుల్లో నన్ను తన పక్కనే కూచోపెట్టుకునే వారు. ఆయన్ని నేను తాతగారూ అని పిలిచేదాన్ని. నన్ను ఆయన అందాల రాశి అని, బంగారు తల్లి అని, చిట్టి వరహా అని ముద్దుగా పిలిచేవారు. ఆయన చక్కని పరిపాలనా దక్షుడు. చాకచక్యంతో యుద్ధాల్లో విజయం సాధించే వాడు. ధర్మాన్ని పాటించే వాడు. సామ్రాజ్యమంతా తిరుగుతూ ప్రజల కష్టసుఖాలు స్వయంగా తెలుసుకునేవాడు. ఆయనకి సాహిత్యమంటే మక్కువ. ఎందరో సంస్కృత, కన్నడ, తమిళ, ఆంధ్ర కవులు ఆయన ఆస్థానంలో వుండి భోగాలనుభవించే వారు. తెలుగు భాషంటే ఆయనకెంతో ఇష్టం. దేశభాషలందు తెలుగు లెస్స అని చాటి చెప్పారు. తెలుగు భాషకు అది స్వర్ణయుగం. అష్టదిగ్గజాలను ఏర్పాటు చేసారు. తిరుమల వేంకటేశ్వరునికి వజ్రకిరీటం నుంచి బంగారు ఖడ్గం దాకా ఎన్నో విలువైన కానుకలు సమర్పించాడు.

# 5

ఒక ద్వారపాలకుడు 'కుంజరయూథంబు దోమ కుత్తుక జొచ్చెన్' అని ఒక సమస్యను రామకృష్ణుని కిచ్చి పూరించమంటే ఆయన చాలా కోపంగా తిడుతూ పూరించారు. రాయల వారు అదే సమస్యను తను ఇచ్చి పూరించమంటే ఈ విధంగా పూరించారు.

రంజన చెడి పాండవులరి
భంజనులై విరటు కొల్వు పాలైరకటా!
సంజయా, విధి నేమందును?
కుంజర యూథంబు దోమ కుత్తుక జొచ్చెన్.'

ఆయన రెండు విధాలుగా చెప్పిన ఆ కవిత్వానికి ముగ్ధులై రాయలవారు, అంటే మా తాతగారు, 'నీ నాలుకకి రెండు వైపులా పదునేనయ్యా రామకృష్ణా' అంటూ ఆయనని పొగిడారు. ఇలా చెప్పాలంటే ఇంకా ఎన్నో. ఆయన అనారోగ్యంతో 1529 లో మరణించారు. అప్పుడు నేను చాలా ఏడ్చాను. ఆయన కొడుకు ఆయన కన్నా ముందరే పోయాడు. అందుచేత ఆయన తన తమ్ముడైన అచ్యుతదేవరాయలను తనకు వారసుడిగా ముందుగానే ప్రకటించాడు.

ఆ రోజులే వేరు. చాలా బాగుండేవి. అప్పుడు ఇప్పట్లా దొంగతనాలు, దోపిడీలు వుండేవి కావు. ఉన్నా కఠినంగా శిక్షలుండేవి. ఇప్పుడు నేరాలకి, ఘోరాలకి కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే నేరాలు, మోసాలు చేసేవాళ్ళు ఎక్కువయారు. తాతయ్యా!....' అని ఇంకా ఏదో చెప్పబోతుంటే అందరూ ఆశ్చర్యంతో నోళ్ళు వెళ్ళబెట్టారు.

తాతయ్య ఆశ్చర్యం నించి తేరుకుని, 'నీకివన్నీ ఎలా తెలుసమ్మా? డెబ్భయి ఏళ్ళవాడిని, నాకే తెలీదు. అటువంటిది, తొమ్మిదేళ్ళ పిల్లవి, నీకెల్లా తెలుసమ్మా? పైగా చూసినట్టు చెబుతున్నావు?' అని అడిగాడు.

'ఔను తాతయ్యా! చూడటమేమిటి? నేను ఆ రాజ్యంలో ఆయన పక్కనే వున్నదాన్ని. తాతయ్యా! నువ్వు పొడుగు నామం దిద్దుకుని, తలపాగా పెట్టుకుంటే అచ్చం రాయలవారిలాగే వుంటావు.'

తన ముద్దుల మనవరాలి మాటలకి ఆయనకి మతి పోయినంత పనైంది. వెంటనే తేరుకుని ఆయన ఆ చిట్టి లావణ్యరాశి జాతకం తనకి తెలిసున్న మహా జాతక బ్రహ్మ, 80 ఏళ్ళ విజ్ఞేశ్వర శర్మకి చూపించాడు.

ఆయన ఆ పిల్ల జాతకం చూసి ఆనందపడి పోయి, 'ఇంతటి మహర్జాతకం ఇంతవరకు నేనే కాదు, ఏ పండితుడూ చూసి వుండడు. ఈ పిల్లకి పూర్వజన్మ జ్ఞానం వుంది. అసలీమె పుట్టింది కృష్ణదేవరాయల వారి కాలంలో. ఆమెకి కాళికామాత వరం వుంది. నాలుగు తరాలనించి నిండు నూరేళ్ళు బతికింది. ఈ ఐదో తరంలోనే పెద్ద గండం వుంది. ఈ గండం గడవడానికి కాళికామాత పూజలు, చండీయాగం చేయించండి. శాంతి కలుగుతుంది. ఈమె దేవత లాంటి పిల్ల. చాలా అందంగా వుంటుంది. మహాజ్ఞాని. కాని ఈ పిల్లని చాలా జాగ్రత్తగా కాపాడుకోండి. ఆ చిట్టి దేవతని దర్శించుకుందుకు నేను కూడా మీ ఇంటికి వస్తాను. అప్పుడు పూజలు, హోమాలు మొదలు పెడదాం.' అన్నాడు

లావణ్య పుట్టిన రోజున ఆమె తల్లి ఆమెకు పట్టులంగా, పట్టు జాకెట్టు తొడిగి, రవ్వల నెక్లెసు, చంద్రహారం, రవ్వల గాజులు వేసింది. పాపిడి పింజరి, జడకుప్పెలు పెట్టి పూల జడ వేసింది. అందానికి ప్రతిరూపం లావణ్య. ఆమె తన అందాన్ని పెద్ద నిలువుటద్దం ముందు నిలబడి చూసుకుంది. మళ్ళీ ఆమెకు అకస్మాత్తుగా గుర్తుకు వచ్చింది. శ్రీకృష్ణదేవరాయలవారి కొలువుకి వెళ్ళిన మొదటి రోజు పరిచారికలు తనను విలువైన నగలతో అలంకరిస్తే అప్పుడు సరిగ్గా ఇలాగే తన రూపాన్ని నిలువుటద్దంలో చూసుకుంది. అప్పుడు తను సరిగ్గా ఇలాగే అందంగా వుంది. అనుకోకుండా తన సవతి తల్లి గుర్తుకు వచ్చింది. ఆమె అద్దంలో తన అందం చూసుకోనివ్వకుండా, అద్దం అందనివ్వకుండా చేసి, ఇంకా ఎన్నో బాధలకి గురి చేసింది. ఆమె వల్లే తనకి కాళికామాత అనుగ్రహం లభించిందేమోనని ఆమెకి కృతజ్ఞతలు చెప్పుకుంది. రాజదర్బారులో వున్నంత కాలం ఆమెకి

తన సవతి తల్లి గుర్తుకు రాలేదు. మళ్ళీ ఇప్పటికి గుర్తుకు వచ్చింది. కాళికామాత చెప్పినట్టు తను ప్రతి జన్మలోను ఎన్నో సుఖభోగాలనుభవించింది.

లావణ్య పెద్ద మహారాజా కుర్చీలో కూచుంది. ఆమె స్నేహితులు బంధువులు అందరూ వచ్చారు. కేకు కట్ చేయించి తినిపించారు. మంగళ హారతులు పాడారు. వీడియో తీసారు. పేదలకి అన్నదానం, వస్త్రదానం చేయమని తన తండ్రికి చెప్పింది. భోజనాలయాక అలాగే చేసారు. పేదలందరికి లావణ్య బట్టలు పంచిపెట్టింది. అందరినీ ప్రేమగా పలకరించింది. కాని ఆమెని ఎన్నో కళ్ళు ఈర్ష్యగా చూసాయి. అవన్నీ గమనించింది లావణ్య.

తాతయ్య ఆమెకి మంత్రించిన విభూతి పెట్టాడు. మర్నాడు ఆమె స్కూలుకి వెడుతుంటే 'ఇవాళ స్కూలుకి వెళ్ళకమ్మా. పూజలు చేయించాలి.' అన్నాడు.

'ఎలా తాతయ్యా వెళ్ళక పోతే? నిన్న పుట్టినరోజు కనక వెళ్ళద్దన్నారు. మొన్న షాపింగుకి తీసికెళ్ళారు. ఈ వారమంతా ఏదో విధంగా స్కూలు మానేసాను. ఈ రోజు కూడా వెళ్ళకపోతే ఎలా? అన్నట్టివాళ స్కూల్లో వక్తృత్వ పోటీలున్నాయి. నన్ను తప్పనిసరిగా పంపించమని నిన్ననే టీచర్ డాడీకి చెప్పింది. రేపు సండే కదా తాతయ్యా. పూజలు రేపు మొదలు పెట్టచ్చులే.' అని లావణ్య స్కూల్ యూనిఫాం వేసుకుని కారులో కూచుంది.

తాతయ్య కూడా 'సరేలే అమ్మా. అలాగే చేద్దాం.' అన్నాడు.

'బై అమ్మా! బై డాడీ! బై బై తాతయ్యా!' అంటూ అందరికీ చేతులూపింది లావణ్య.

'సాయంత్రం అమ్మవారి గుడికెడదాం. త్వరగా వచ్చేసెయ్యమ్మా.' అన్నాడు తాతయ్య.

ఆ సాయంత్రం లావణ్య రాలేదు. మర్నాడూ రాలేదు. ఆమె ఎప్పటికీ ఇంక రాదు. కిడ్నాపర్ల వలలో చిక్కుకుని దారుణంగా హత్య చెయ్యబడింది!

'ఇంక పుట్టిన రోజులు చెయ్యద్దమ్మా.' అన్న లావణ్య మాటలు తల్చుకుని భోరున ఏడ్చింది కన్న తల్లి.

తాతయ్య కుప్ప కూలిపోయాడు.

తండ్రి స్పృహలో లేడు.

లావణ్యని దర్శించుకుందామని వచ్చిన సిద్ధాంతిగారు ఆ రోజు స్కూలుకి వెళ్ళకుండా పూజలు చేయిస్తే బాగుండేది అనుకున్నారు.

'పుట్టిన రోజు చెయ్యకుండా వుంటే బాగుండేదేమో!' కన్న తల్లి బాధ.

టి.వి. ఛానెల్స్‌లో బ్రేకింగ్ న్యూస్! లావణ హత్య చెయ్యబడింది!

టి.వి.లో దేవతలాంటి అందాల చిన్నారి పాప లావణ్యని, స్వచ్ఛమైన ఆమె చిరునవ్వుని చూసి కంట తడిపెట్టని వారు లేరు. ఆ బంగారుపాపని చంపడానికి ఆ కిరాతకులకి చేతులెలా వచ్చాయో అని బాధ పడ్డారు. ఆమెని చంపిన మానవత్వం లేని కిరాతకులు ఎవరై వుంటారు? 'వక్తృత్వ పోటీలున్నాయి, మీ పాపని తప్పనిసరిగా రేపు స్కూలుకి పంపించండి.' అని

## 7

టీచరులా ఫోనులో మాట్లాడిన వాళ్ళని ఇంటిలో వాళ్ళు, పోలీసులు అనుమానించలేదా? ఎవ్వరైతేనేం? నిందితులు దొరికినా చనిపోయిన పాప తిరిగి వస్తుందా?

మళ్ళీ మళ్ళీ ఇవి మామూలే. కానీ ఇలా ఎన్నాళ్ళు? ఈ మృగాలు మనుషులుగా మారరా? తరచు ఎన్నో ఘోరాలు జరుగుతోంటే ఏ ప్రభుత్వాలు అరికట్టలేవా? ఈ సమాజంలో ఎవరికీ బాధ్యత లేదా? ఈ దారుణాలని అరికట్టడానికి పరిష్కారమే లేదా? ఇంకా...ఇంకా...ఎన్ని బ్రేకింగ్ న్యూస్‌లు? ఈ బ్రేకింగు న్యూసులకి బ్రేకులు పడవా? వీటికి అంతం లేదా?

ఆ బంగారు పాప మరణాన్ని ఎవరూ జీర్ణించుకోలేక పోతున్నారు.

పంచభూతాలన్నీ ఏకమై ఉగ్ర రూపం దాల్చాయి. ఎన్నో నేరాలని, ఎన్నో ఘోరాలని సహనంతో భరించే భూమాతకి కోపం వచ్చి ఫెళ ఫెళారావాలతో బద్దలైంది. ఎత్తైన భవనాలన్నీ కుప్ప కూలాయి.

సముద్రాలు పొంగి అంతా జలమయం అయింది. పంచభూతాలన్నీ ఏకమై ఉగ్రరూపం దాల్చి ప్రళయాన్ని సృష్టించాయి. పాపాత్ములని, పుణ్యాత్ములని, సమస్త భూమండలాన్ని తమలో ఐక్యం చేసుకున్నాయి.

కలియుగం అంతమైంది!

యుగాంతం అయిపోయింది! పంచ భూతాలు శాంతించాయి.

బ్రహ్మ కొత్త సృష్టికి శ్రీకారం చుట్టాడు.

కాలచక్రం మాత్రం ఆగదు.

కొత్త యుగం ప్రారంభమయింది! ఒకటవ శతాబ్దం!

కొక్కొరోకో అంటూ ఉదయాన్నే కోడి కూస్తూ అందరికీ కొత్త యుగాది శుభాకాంక్షలు తెలుపుతూ మేలుకొలిపింది.

సముద్రంలో కెరటాలు బద్ధకించకుండా ఉవ్వెత్తున లేచి కింద పడుతున్నాయి.

మొక్కలు, చెట్లు, పువ్వులు మేఘాలనించి కురిసిన వర్షానికి నీటి బిందువులు మీద పడి పులకించి పోయాయి.

వాటి పులకింతలు చూసి మయూరాలు ఆనందంతో పురులు విప్పి నాట్యం చేయసాగాయి.

ప్రకృతి ఎంతో ఆహ్లాదకరంగా, రమణీయంగా వుంది.

చక్రభ్రమణం! సృష్టి రీసైక్లింగ్ జరుగుతోంది.

'సన్నగ వీచే చల్లగాలికి...' అంటూ రేడియోలో వస్తున్న సుశీలమ్మ మధురగానం వింటూ కోకిలమ్మలు గొంతు సవరించుకుని కుహూ కుహూరావాలు చేసాయి.

అప్పుడే పుట్టిన ఒక పాప శ్రావ్యంగా ఏడుస్తోంది. అందమైన ఆ పాపకి లావణ్య అని పేరు పెట్టారు.

## 8

కొత్త యుగం మొదలైంది.  మనం ఒకటో శతాబ్దంలో వున్నాం కాబట్టి మొదటినించీ మనం జాగ్రత్తగా జీవిద్దాం.  ఏ తప్పులూ చేయద్దు.  అక్రమాలు, అన్యాయాలు, దొంగతనాలు, హత్యలు, దోపిడీలు, కిడ్నాపులు, తగాదాలు - అసలు వాటికి అర్థమే తెలీకుండా, వాటికి ఏ మాత్రం తావివ్వకుండా మంచిగా బతుకుదాం.  మనం మనుషులం.  క్రూర మృగాలం కాదు. మనుషులుగానే జీవిద్దాం.  డబ్బుకి ఆశ పడి అక్రమాలకి పాలు పడకుండా వుందాం.  అసలు మనం డబ్బుని సృష్టించనే వద్దు.

కోకిలమ్మకి కుహూ కుహూలే తప్ప ఎంత ప్రయత్నం చేసినా 'సన్నగ వీచే చల్లగాలికి' అంటూ సుశీలమ్మలా పాడడం చేతకావటల్లేదు.

కోకిలమ్మ పడుతున్న అవస్థకి చిన్నారి లావణ్య కేరింతలు కొడుతూ ఫక్కున నవ్వింది

********************

ARA VAULTS

SAFE DEPOSIT BOXES

SECURE YOUR VALUABLES

BULLION JEWELLERY DOCUMENTS DATA CURRENCY

WESTERN SYDNEY'S

# MOST SECURE SAFE DEPOSIT BOXES

## OWNED & OPERATED BY INDUSTRY EXPERTS


Our private, state-of-the-art vault is equipped with multiple layers of advanced electronic security, providing our members with both world-class security and peace of mind. Visit ARA Vaults today to learn how we can provide the most secure storage for your valuables.



**PH: 02 8326 7907**

aravaults.com.au


SRI LAKSHMI SUPERMARKET
SLS
WEEKEND DEALS
Friday
Saturday &
Sunday Only
FRUIT & VEG
SPICES & LENTILS
FROZEN FOODS
UTENSILS
SNACK
FLAVOURS
RICE
Visit our store for
Weekly specials
WIDE RANGE OF GROCERIES,
INDIAN, SRILANKAN, NEPALESE,
PAKISTAN & BANGLADESH
86 Station Street,
Wentworthville NSW 2145



# కామేశ్వరి



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra times are finishing and Varjyam times are start to finish - Standard or Daylight Saving Time (AEST/NZDT) as applicable in Australia.

## మార్చి 2020

శ్రీ వికారి ఫాల్గుణ శు షష్ఠి నుండి
శార్వరి చైత్ర శు షష్ఠి వరకు

శు – శుద్ధ; బ – బహుళ; వ – వర్జ్యం; పూ – పూర్వ; ఉ – ఉత్తర; రా - రాహు కాలం; పూర్తి అనగా తిథి/నక్షత్రం 00:00 నుండి మరుసటి రోజు 00:00 గంటల వరకు - 24 గంటల వ్యాప్తి. ఆస్ట్రేలియా లోని సిడ్నీ మెల్బోర్న్ కాల మానాలకు వర్తిస్తుంది.

పంచాంగ కర్తలు: నేతి శివరామకృష్ణ శాస్త్రి (సిడ్నీ) & కర్రా భాస్కర శర్మ (మెల్బోర్న్)

| | | | | | |
|---|---|---|---|---|---|
| **ఆది**<br>రా - 16:30 to 18:30 | **1** ఫాల్గుణ<br>శు షష్ఠి 16:38<br>భరణి 12:11<br>వర్జ్యం లేదు | **8**<br>శు త్రయోదశి 11:49<br>ఆశ్లేష 12:20<br>వ 2:8 - 3:36<br>వ 22:58 - 0:23 | **15**<br>బ షష్ఠి 9:51<br>అనురాధ 16:51<br>వ 22:25 - 0:0 | **22**<br>బ త్రయోదశి 15:34<br>ధనిష్ఠ 1: 9<br>వ 9:13 - 11: 0 | **29**<br>శు చవితి 5:39<br>కృత్తిక 20:52<br>వ 7:36 - 9:22 |
| **సోమ**<br>రా -7:30 to 9:30 | **2**<br>శు సప్తమి 18:16<br>కృత్తిక 14:30<br>వ 1:21 - 3:6 | **9●**<br>శు చతుర్దశి 8:25<br>మఖ 9:36<br>వ 16:35 - 17:59 | **16**<br>బ సప్తమి 8:42<br>జ్యేష్ఠ 16:43<br>వర్జ్యం లేదు | **23**<br>బ చతుర్దశి 17:53<br>శతభిషం 4: 1 వ 11:11 - 12:59 | **30**<br>శు పంచమి 7:25<br>రోహిణి 22:51<br>వ 14:11 - 15:55 |
| **మంగళ**<br>రా - 15:00 to 16:30 | **3**<br>శు అష్టమి 19:17<br>రోహిణి 16: 6<br>వ 7:34 - 9:16<br>వ 21:53 - 23:32 | **10**<br>శు పూర్ణిమ 4:43<br>పుబ్బ 6:34<br>వ 12:52 - 14:16 | **17**<br>బ అష్టమి 8:25<br>మూల 17:15<br>వ 15:36 - 17:15 | **24●**<br>బ అమావాస్య 20:23<br>పూర్వాభాద్ర 6:53<br>వ 17:39 - 19:26 | **31** చైత్ర<br>శు షష్ఠి 8:43<br>మృగశిర పూర్తి<br>వ 4:47 - 6:29 |
| **బుధ**<br>రా - 12:00 to 13:30 | **4**<br>శు నవమి 19:25<br>మృగశిర 16:54<br>వర్జ్యం లేదు | **11**<br>బ పాడ్యమి 0:49<br>బ విదియ 20:58<br>ఉత్తర 3:34<br>వ 10:54 - 12:18 | **18**<br>బ నవమి 8:48<br>పూర్వాషాఢ 18:28<br>వ 3:20 - 5:1 | **25** చైత్ర<br>శు పాడ్యమి 22:47<br>ఉత్తరాభాద్ర 9:47<br>వ 23:18 - 1: 6<br>**వసంత ఋతువు** | **School Holidays**<br>**Vic: 28 Mar – 13 Apr** |
| **లక్ష్మి**<br>రా - 13:30 to 15:00 | **5**<br>శు దశమి 18:46<br>ఆరుద్ర 17: 0<br>వ 1:20 - 2:56 | **12**<br>బ తదియ 17:28<br>హస్త 0:31<br>చిత్ర 21:46<br>వ 7:36 - 9:1 | **19**<br>బ దశమి 9:54<br>ఉత్తరాషాఢ 20:22<br>వ 3:6 - 4:50 | **26**<br>శు విదియ పూర్తి<br>రేవతి 12:49<br>వర్జ్యం లేదు | Festivals & Holidays<br>9 - Holi<br>25 – శ్రీ Sarvari Ugadi |
| **శుక్ర**<br>రా - 10:30 to 12:00 | **6**<br>శు ఏకాదశి 17:12<br>పునర్వసు 16: 7<br>వ 4:33 - 6:6<br>వ 23:35 - 1:4 | **13**<br>బ చవితి 14:19<br>స్వాతి 19:34<br>వ 2:51 - 4:18 | **20**<br>బ ఏకాదశి 11:22<br>శ్రవణం 22:37<br>వ 0:45 - 2:30 | **27**<br>శు విదియ 1:19<br>అశ్విని 15:39<br>వ 11:11 - 12:58 | **Sydney**<br>**Sun Rise Set**<br>1 6:44 19:30<br>8 6:49 19:21<br>15 6:55 19:12<br>22 7:00 19:02<br>29 7:06 18:53 |
| **శని**<br>రా - 09:00 to 10:30 | **7**<br>శు ద్వాదశి 14:48<br>పుష్యమి 14:30<br>వర్జ్యం లేదు | **14**<br>బ పంచమి 11:43<br>విశాఖ 17:51<br>వ 0:46 - 2:15<br>వ 21:41 - 23:13 | **21**<br>బ ద్వాదశి 13:25<br>ధనిష్ఠ పూర్తి<br>వ 3:2 - 4:48 | **28**<br>శు తదియ 3:34<br>భరణి 18:20<br>వ 2:19 - 4:6 | **Melbourne**<br>**Sun Rise Set**<br>1 7:05 20:00<br>8 7:12 19:50<br>15 7:18 19:40<br>22 7:25 19:29<br>29 7:31 19:18 |

namassivabhyam navayavvanabhyaam parasparaslista vapurdharabhyam ||
nagendra kanya vrushakethanabhyam namonamassanka parvateebhyam ||

# BRAND NEW MELBOURNE CBD & SOUTHBANK APARTMENTS

**1, 2 & 3 beds from $489,000* (Off-the-plan)**




Walk to Melbourne city centre, Arts Precinct, shopping, cafes, restaurants, parks, transport & more.

Easy Access to RMIT & Melbourne University.

Exclusive resident facilities: Indoor pool, gym, terrace courtyard, BBQ, concierge & more.

✔ **Low Owners Corporation Fees (Strata Fees)**

BUY DIRECT *from* AUSTRALIAN OWNED DEVELOPER

**INSPECT IN SYDNEY OFFICE BY APPOINTMENT:**

**299 Elizabeth Street, Sydney**

**1800 44 55 20**

Multilingual staff available, many Indian languages spoken

**centralequity.com.au**

CENTRAL EQUITY 30TH YEAR CELEBRATION

AWARD WINNING MELBOURNE DEVELOPER

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*

*Price as at 28/6/2018 until sold.


SMG Stone
SMG Stone pty ltd.
Web: http://www.smgstone.com.au
Phone : +61 2 9708 5566
Mobile : +61 418 696 672
Email: info@smgstone.com.au
STONE WITH LIFE
FOR STYLE AND ELEGANCE
FOR INDOORS AND OUTDOORS
Welcome to SMG Stone Pty Ltd . SMG Stone, based in Sydney, is committed to bring the nature to your homes from around the world. Established in 1992, SMG gained expertise in selecting, procuring and supplying natural stone from around the world. SMG has a huge selection of surfacing options for paving, building facades, lobbies, vanities, staircases and landscaping features. We are direct importers and wholesale distributors of quality natural stones such as granite, marble, slate, sandstones, cobble and the engineered stones in slab form for use in the manufacture of kitchen and vanity bench tops as well as other building uses.
Based in Sydney Australia with warehouses in Sydney and Melbourne, we are one of the reputed suppliers of an exclusive range of world class marble stone, granite and other natural stones. We import natural stone from around the world.
At SMG Stone Pty Ltd (SMG) we have the finest and largest product range. Our Sydney warehouse contain over 50,000sqm of natural stone. We have streamlined the supply chain for your convenience. We aim to achieve 100% client satisfaction by delivering a beautiful product with the highest quality and most importantly, with the right price. As project suppliers, we are able to procure natural stone according to your own specifications.
Specialized in the supply of natural stone products for hospitality, multi-family residential dwellings and institutional projects.
BRING NATURE TO HOMES
Designed by: DSLRCREW

# సంగీత నాదామృతం

**డా. పద్మ మల్లెల, సిడ్నీ**



రాగాల యొక్క విభజనను కొనసాగిస్తూ తదుపరి క్రమంలో వచ్చేవి వక్ర రాగాలు. ఒక క్రమంలో లేకుండా స్వరములు ఆరోహణ అవరోహణలో వక్ర గతిని కలిగిన రాగాలను వక్ర రాగాలుగా పేర్కొనబడ్డాయి. శ్రీమాన్ ఎన్. సి. పార్థసారధి మరియు ద్వారకా పార్థ సారధి గార్లు రచించిన గానకళా బోధిని అనే పుస్తకంలో ఇచ్చిన వివరణ ఇలా ఉంది

"ఆరోహణ అవరోహణలో వక్రమనగా ఆరోహణలోగాని అవరోహణలో
గాని స్వరములు క్రమపద్ధతిగా నిచ్చెన మెట్ల వలే తన తన అంతస్తు ను బట్టి ఎక్కుట గాని, దిగుట గాని చేయక పైకి ఎక్కి మరల క్రిందికి దిగి తదుపరి ఆరోహించుటకు వక్రమనిపేరు" . ఇవి తిరిగి 3 రకాలుగా విభజింప బడ్డాయి.

1) ఆరోహణలో మాత్రమే వక్రంగా ఉండే రాగాలు

2)అవరోహణలో మాత్రమే వక్రంగా ఉండే రాగాలు ఇంకా 3వ రకంఆరోహణ అవరోహణ రెండింటిలో వక్రంగా ఉండే రాగాలు. ఇక ఇప్పుడు ఈ 3 విభాగాలకు ఉదాహరణ చూద్దాం. **ఆనందభైరవి** అనే రాగ ఆరోహణ అవరోహణ :

"సగరిగమపదపస/ సనిదపమగరిస" అలాగే **బేగడ**

"సగరిగమపదపస/ సనీదపమాగరిస" ఇంకా **బహుదారి**

"సగమదపదనిస/ సనిపమగస" వీటన్నిటినీ గమనిస్తే
ఆరోహణలో వక్రగతి తెలుస్తుంది.

ఇక అవరోహణలోవక్రగతి ఉదాహరణలు మనందరికి చిర పరిచిత మయిన 'ఎందరోమహానుభావులు అనే కీర్తన కలిగిన 'శ్రీ' రాగ మూర్ఛన :
"సరిమపనిస/ సని పదని పమరిగరిస"

ఈ శ్రీ అనే రాగం బహుళ ప్రాచుర్యమును పొంది అన్ని రకాల సంగీతా లలో అంటే సినిమా లలో, ఇంకా లలిత సంగీతాలలో మంగళ ప్రద మైన సన్నివేశాలన్నిటిలో ఉపయోగించబడే రాగం.

ఇంకొక ప్రముఖమైన కీర్తన 'రా రా మా ఇంటి దాకా' అనే కీర్తన కలిగిన అసావేరి రాగం కూడా అవరోహణ వక్రగతి కలిగి ఉంది. అది క్రింది విధంగా ఉంది.

“సరిమపదస/ సనిసపదనిదపమాగరిస”.

ఇక మూడవ విభాగం ఆరోహణ అవరోహణ రెండు వక్రగతిని కలిగిన రాగాలు. వీటినే ఉభయ వక్ర రాగాలు అనికూడ అంటారు. ఉదాహరణకి ఈక్రింది ఆరోహణ అవరోహణ గమనించండి:

“సరిగమ పమ దనిస/ సనీదపమగమ రిగరిస”

ఇది కరుణ రసాన్ని నిండుగా పండించ కలిగే ‘**శహన**’ అనే రాగ ఆరోహణ అవరోహణ. ఈ విభాగానికి ఇంకొక ఉదాహరణ ఇంకొక ప్రసిద్ధ రాగమయిన **కానడ**. దీని మూర్ఛన ఈ క్రింది విధంగా ఉంది.

“సరిగమపమదనిస/ సనిపమగామరిస”.

ఇక ఈ రాగవిభజనలో చివరి అంశం పంచమాంత్య, దైవతాంత్య మరియూ నిషాదాంత్య రాగాలు. అంటే ఈ రాగాలలో ఉదాహరణకి పంచమాంత్య రాగాలలో, మనం ముందు సంచికలలో వివరించుకు న్న స్థాయి అనే అంశం ప్రకారం ఏదైనా రాగంలో మధ్య స్థాయి పంచ మం పైన సంచారాలు లేని ఎడల ఆ రాగాన్ని పంచమాంత్య రాగంగా
పేర్కొంటారు. ఉదాహరణకి నవరోజు అనే రాగం శంకరాభరణ రాగం యొక్కపంచమాంత్య జన్యం. మనం అతి ఇష్టంగా పాడుకొనే ‘జో వచ్చుతానంద’, మరియు అతిప్రసిద్ధమయిన ‘రామచంద్రాయ’ అనే రామదాసు కీర్తన ఈ రాగంలోనే ఉన్నాయి.

ఇక మనందరికీ అత్యంత ఇష్టమయిన ‘ముద్దు గారే యశోద’ అనే కీర్తన కలిగిన ‘కురంజి’ అనే రాగం శంకరాభరణ రాగం యొక్క ‘దైవతాంత్య’ జన్యమే. దైవతాంత్య అంటే దైవతం అనే స్వరం తరువాత సంచారాలు లేని రాగం అనమాట. నాగస్వరాన్ని తలపింప చేసే **‘పున్నాగ వరాళి’** అనే రాగం 8 వ మేళ కర్త అయిన హనుమత్తోడి యొక్క దైవతాంత్య జన్యమే.

ఇక మనందరం రామచంద్రుణ్ణి వేడుకొనే ‘ఏ తీరుగ నను దయ జూచె దవో’ అనే భద్రాచల రామదాసు కీర్తన అతి ప్రసిద్ధ మయిన మాయా మాళవ గౌళ రాగం యొక్క ‘నిషాదాంత్య’ జన్య రాగజన్యం. తిరిగి నిషా దాంత్య అంటే నిషాదము అనే స్వరము తరువాత సంచారాలు లేని రాగాలు. ఈ పేర్కొన్న సదరు రాగాలలో రాగం యొక్క గమనం చాలా limited గా ఉండి కర్ణాటక సంగీతానికి ముఖ్యమైన మనోధర్మ (creative) సంగీతానికి ఎక్కువ వీలు లేని రాగాలన్నమాట. కాని చక్కని జనరంజకమయిన రాగాలు.

కనుక ఈ రాగవిభజన అనే అనంత సాగరాన్ని దీనితో ముగిస్తూ వచ్చే సంచిక నుండి మన సంగీ తానికి అత్యంత ముఖ్యమైన తాళదశ ప్రాణాలను తెలుసుకుందాం.

ఇప్పుడు మనం ఎప్పుడూ చేసుకుంటున్న కీర్తన చర్చలో ఈసారి త్యాగరాజ స్వామి వారి నౌకా చరిత్రం అనే గేయ నాటిక లోని ‘చూడరే చెలులార’ అనే కోలాట దరువును పరిచయం చేస్తాను. ప్రస్తుతం ఇది ఉగాది సంచిక కనుక యమునాతీర అతి ఆహ్లాదకర వాతావరణాన్ని అతి రమ్యంగా చూపించిన త్యాగరాజ స్వామి వారి వర్ణనాపటిమను ఈ కీర్తనలో చూడచ్చు. ఉగాది పండగ అనగానే కోయిల పాటలు, వసంత ఋతువు యొక్క చల్లని మలయ మారుతాలూ కనుక అవన్నీ సూచించ బడిన ఈ కీర్తన తెలుసుకుందాం.

పల్లవి:

చూడరే చెలులారా యమునాదేవి సొగసెల్ల సంతోషమున

చరణాలు:

1) ఎఱ్ఱని పంకేరుహములే అందు ఇంపైన భృంగ(తుమ్మెద)
నాదములే

2) ఇసుక తిన్నెలు ఎంత తెలుపే మేను ఇంద్ర నీలము వంటి
నలుపే( యమున నీరు నల్లగా ఉంటుంది)

3) మెటికలు (మెట్లు) వజ్రంపు శిలలే అందు కుటిలమైన చిన్ని
అలలే

4) హంసల రవళిచే చాల దేవి అదిగో చెలంగె నీ వేళ

5) పొలతులార పొదరిండ్లే తేనెలొలుకు ఖర్జూరపు పండ్లే

6) ఫలములచే ద్రాక్ష లతలే అందు పచ్చని చిలుకల జతలే

7) వింత వింత విరులవాసే మది కెంతెంతో మరులయ్యేసే

8) కోకిలములూ మ్రోసెనే మరుడు కుసుమ శరంబు లేసెనే

9) చల్లని మలయ మారుతమే కృష్ణ స్వామిని గూడేది సతమే

10) రాజవదనలారా కనరే త్యాగరాజ సఖుని పాట వినరే
||చూడరే చెలులారా ||

కనుక పాఠకులందరికి మలయ మారుత గతులతో, కోకిల ధ్వనులతో సాగే వసంత నవ రాత్రుల మరియూ ఉగాది శుభాకాంక్షలతో సెలవు.
అతి సొగసైన ఈ మలయమారుత త్యాగరాజస్వామి వారి కీర్తన బృందగానం ఈ లింకు ద్వారా విని ఆనందించండి.

https://www.youtube.com/watch?v=AUFDc4QpArA

❖❖❖❖❖


SIRI SAMPADA'S
TELUGU VOICE OF AUSTRALIA
WHY INVEST WITH US ?
Duplex villas starting at just ₹34.99lakhs
Located right next to a 1000 acre Green Special Economic Zone On Hyderabad - Bangalore NH 44
Assured monthly returns Upto ₹15000 a month
THE WHITE VILLAS
JADCHERLA
+91 98854 54012 - +91 9908502222
SIRI SAMPADA
Trust . Innovation . Tradition
www.sirisampada.com
In Association With
Telugu Association Sydney

# పాట నేర్చుకుందామా/పాడుకుందామా

**చిత్రం: శృతిలయలు (1976)**

**సంగీతం: కె.వి.మహదేవన్**

**సాహిత్యం: శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య**

**గానం: వాణీజయరాం, ఎస్.పిబాలసుబ్రహ్మణ్యం**

ప|| ఇన్నిరాసుల యునికి యింతి చెలువపు రాశి | కన్నె నీ రాశి కూటమి గలిగిన రాశి ||

చ|| కలికి బొమ విండ్లుగల కాంతకును ధనురాశి | మెలయు మీనాక్షికిని మీనరాశి |
కులుకు కుచకుంభముల కొమ్మకును కుంభరాశి | చెలగు హరిమధ్యకును సింహరాశి ||

చ|| చిన్నిమకరాంకపు బయ్యెద చేడియకు మకరరాశి | కన్నెపాయపు సతికి కన్నెరాశి |
వన్నెమై పైడి తులదూగు వనితకు దులారాశి | తిన్నని వాడి గోళ్ళ సతికి వృశ్చికరాశి ||

చ|| ఆముకొను నొరపుల మెరయు నతివకు వృషభరాశి | గామిడి గుట్టుమాటల సతికి కర్కాటకరాశి |
కోమలపు చిగురుమోవి కోమలికి మేషరాశి | ప్రేమ వేంకటపతి గలిసె ప్రియ మిథునరాశి ||

https://www.youtube.com/watch?v=oTnCqthocil

❖❖❖❖❖









❖❖❖❖❖





08:00 - 10:00 AM Sydney Time on Sat
02:30 - 04:30 AM India time
16:00 - 18:00 Hrs New York Time (Day -1 or Fri)
[ For India/US +1 Hour during Australia Winter Time]

Listen to Radio on 2TripleO FM 98.5 or DAB 985 or

You can also listen on PC/ internet, the URL is:
https://2tripleo.com.au/en-au/
http://s7.viastreaming.net/8500/m/

The program can also be listened over phone-audio by dialling: **+61 2 8080 5650**

via **TuneIn** App on **Android | iPhone**

**తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని**
**2TripleO FM98.5 MHz**
**DAB 985**
**Saturdays 08:00 – 10:00AM Sydney Time**

27 సంవత్సరాలుగా సిడ్నీ తెలుగువారిని ప్రతి శనివారం ఉదయం 08:00 - 10:00 గంటల వరకు, మంచి మంచి అంశాలతో అలరిస్తూ, 25 ప్రసారకుల స్వచ్ఛంధ సేవలతో రేడియో కార్యక్రమాలను అందిస్తున్న
తెలుగువాణి కార్యక్రమాలను
2TripleO FM 98.5 అలవరసాలపై
**వినండి. వినిపించండి. వింటూ ఉండండి.**
ప్రసారకులుగా కార్యక్రమాలు అందించాలనే ఆసక్తి ఉన్నవారు;
కారక్రమాలకు ఆర్థికంగా ప్రోత్సాహం అందించ తలచుకున్నవారు;
వ్యాపార ప్రకటనలను ఇవ్వదలచుకొన్నవారు;
మా కార్యక్రమాలపై అభిప్రాయాలను తెలియచేయాలనుకొనేవారు – సంప్రదించండి:

శ్రీ సారధి మోటమఱ్ఱి, 0430 022 130 or vani@sydneytelugu.org

**https://www.facebook.com/TeluguVaniSydney**


❖❖❖❖❖



**బాలవాహిని**

# నీకు – నాకు

*nIku - nAku*

చెన్నపట్నం - చెరుకు ముక్క,

*chennapaTnam - cheruku mukka,*



నీకో ముక్క - నాకో ముక్క.

*nIkO mukka - nAkO mukka.*

భీముని పట్నం - బిందెల జోడు,

*bhImuni paTnam - bindela jODu,*



నీకో బిందె - నాకో బిందె.

*nIkO binde - nAkO binde.*

కాళీపట్నం - కాసుల జోడు,

*kALIpaTnam - kAsula jODu,*



నీకో జోడు - నాకో జోడు.

*nIkO jODu - nAkO jODu.*



కొండపల్లి - కొయ్యా బొమ్మ,

*konDapalli - koyyA bomma,*

నీకో బొమ్మ - నాకో బొమ్మ.

*nIkO bomma - nAkO bomma.*

నక్కపల్లి - లక్క పిడత,

*nakkapalli - lakka piData,*



నీకో పిడత - నాకో పిడత.

*nIkO piData - nAkO piData.*

నిర్మలపట్నం - బొమ్మల పలక,

*nirmalapaTnam - bommala palaka,*



నీకో పలక - నాకో పలక.

*nIkO palaka - nAkO palaka.*

**బంగినపల్లి - మామిడి పండు,**

*bamginapalli - mAmiDi pamDu,*



**నీకో పండు - నాకో పండు.**

*nIkO pamDu - nAkO pamDu.*

**వేచీ ఉండు – తెచ్చే దాకా,**

*vEchi unDu – techchE dAkA,*

**చూస్తూ ఉండు – ఇచ్చే దాకా.**

*chUstU unDu – ichchE dAkA.*

## ఇచ్చే చెట్టు

ప్రకృతినుంచి మానవుడు తన స్వార్థం కోసం అనేక వస్తువులను తీసుకుంటాడు. వాటివల్ల ప్రకృతికి కలిగే నష్టాన్ని ఏమాత్రం ఆలోచించడు. కానీ ప్రకృతి మాత్రం అడిగినదల్లా ఇస్తూ మానవుడికి సాయం చేస్తూనేఉంది.

“ఒక కొవ్వొత్తి తాను కాలుతూ ఇతరులకు వెలుతురు చూపుతుంది” అన్న మాటను కథారూపంగా చూపించాం. ❋

### ఇచ్చే చెట్టు

అనగనగా ఒక అడవి.
అందులో ఒక జామ చెట్టు.
అడవికి దగ్గర్లో ఒక ఊరు.
ఆ ఊరిలో ఒక అబ్బాయి.
ఆ అబ్బాయి రోజూ అడవికి వెళ్ళేవాడు.
జామచెట్టు ఎక్కి ఆడేవాడు,
కొమ్మలు ఎక్కి దూకేవాడు,
గుబురుల్లో దాగుడు మూతలు ఆడేవాడు.

చెట్టు ఆకులు ఏరి కిరీటం చేసేవాడు.
తలమీద పెట్టుకునేవాడు,
“నేనే అడివికి రాజుని” అని ఆడేవాడు.
పళ్ళు కోసుకు తినేవాడు,
నీడని పడుక్కునేవాడు.

అబ్బాయికి చెట్టంటే ఇష్టం,
చెట్టుకి వాడంటే ఇష్టం!

*చెట్టు సంతోషించేది.*

అలా చాలా కాలం గడిచింది.

అబ్బాయి పెరిగి పెద్దయ్యాడు.

రాను రాను చెట్టు దగ్గరకు వచ్చేవాడు కాదు.

*చెట్టు ఒంటరిదైపోయింది!*

కొంత కాలానికి అబ్బాయి వచ్చాడు.

"రా! అబ్బాయి, వచ్చి కొమ్మలెక్కు,
కొమ్మల మీద ఊగు,
పండ్లు తిను,
నీడను పడుకో్కో,
సంతోషంగా ఆడుకో" అని పిలిచింది చెట్టు.

"ఇపుడు నేను కొమ్మలెక్కి ఆడను.
పెద్దవాడినైపోయాను.
ఆట వస్తువులు కొనుక్కుని ఆడుకుంటాను.
నాకు డబ్బు కావాలి.
డబ్బు ఇవ్వగలవా?" అని అడిగాడు.

"అయ్యో! నాదగ్గర డబ్బులేదు, ఆకులు, పళ్ళు తప్ప.
నా పళ్ళు కోసుకుని బజారులో అమ్ము.
అప్పుడు డబ్బు వస్తుంది. దానితో కావలసినవి కొనుక్కుని
సంతోషంగా ఉండు" అంది చెట్టు.

అబ్బాయి చెట్టెక్కి, పళ్ళన్నీ కోసి,
గంపలకి ఎత్తుకుని వెళ్ళిపోయాడు.



*చెట్టు సంతోషించింది.*

మళ్ళీ చాలాకాలందాకా ఆ అబ్బాయి రాలేదు.

*చెట్టు ఒంటరిదైపోయింది!*

ఒకరోజు మళ్ళీ అబ్బాయి వచ్చాడు.

వాడిని చూసి చెట్టు పులకరించింది.

"రా! అబ్బాయి, వచ్చి కొమ్మలెక్కు,
కొమ్మల మీద ఊగు, నీడను పడుకో్కో,
సంతోషంగా ఆడుకో" అంది చెట్టు.

"నాకు చెట్టు కొమ్మలెక్కి ఆడడానికి తీరికలేదు.
పెళ్ళి చేసుకోవాలి. పెళ్ళాంతో ఉండడానికి ఇల్లు లేదు.
ఇల్లు ఇవ్వగలవా?" అని అడిగాడు.



"అయ్యో! నాదగ్గర ఇల్లు లేదు. ఆకులు కొమ్మలు తప్ప.
నాకొమ్మలు నరికి ఇల్లు కట్టుకో.
అందులో నీ భార్యతో సంతోషంగా ఉండు" అంది.

అబ్బాయి చెట్టు కొమ్మలు నరికి,
బండికెక్కించి తీసుకుపోయాడు.



*చెట్టు సంతోషించింది.*

మళ్ళీ చాలాకాలందాకా ఆ అబ్బాయి రాలేదు.

*చెట్టు ఒంటరిదైపోయింది!*

మరికొంత కాలానికి ఒకరోజు అబ్బాయి వచ్చాడు.

వాడిని చూసి చెట్టు పులకరించింది. కానీ మాట రాలేదు.
"రా! అబ్బాయి, వచ్చి నన్ను ఆనుకుని పడుక్కో" అంది చెట్టు మెల్లగా.

"నేను పెద్దవాడినైపోయాను.
విదేశాలు వెళ్ళి డబ్బు సంపాదించాలి.
దానికి నావ (పడవ) కావాలి.
నావ ఇవ్వగలవా?" అని అదిగాడు.

---

"అయ్యో! నాదగ్గర నావ లేదు. కాని నా బోదె కరికి నావ చేసుకో. అందులో విదేశాలు వెళ్ళి సంతోషంగా ఉండు" అంది.

అబ్బాయి బోదె నరికి నావ
చేసుకుందుకు తీసుకుపోయాడు.



*చెట్టు సంతోషించింది.*

మళ్ళీ చాలాకాలందాకా ఆ అబ్బాయి రాలేదు.

*చెట్టు ఒంటరిదైపోయింది!*

చాలా కాలం తర్వాత అబ్బాయి వచ్చాడు.
వాడిని చూసి చెట్టు సంతోషించింది.

*"రా! అబ్బాయి" అని పలకరించింది.*

*"ఇప్పుడు నాదగ్గర తినడానికి పండ్లు లేవు" అంది చెట్టు.*

"తినడానికి నా పళ్ళు గట్టిలేవు" అన్నాడు అబ్బాయి.

*"ఊగడానికి కొమ్మలులేవు".*

"ఊగడానికి చేతులు పట్టులేవు".

*"ఎక్కడానికి బోదె లేదు".*

"ఎక్కడానికి మోకాళ్ళ నొప్పులు".

*"అయ్యో! నీకు ఇవ్వడానికి నా దగ్గరేమీ లేదు, ఒక్క మొండి బోదె తప్ప!".*

"నిన్ను ఎక్కువ ఏమీ అడగను. కూర్చుని విశ్రాంతి తీసుకుంటాను. చోటు ఇవ్వగలవా?" అని అడిగాడు.

*"ఐతే రా అబ్బాయ్! వచ్చి నా మొండి బోదె మీద కూర్చుని విశ్రాంతి తీసుకో" అంది చెట్టు ఉదారంగా.*

అబ్బాయి కూర్చున్నాడు.

*చెట్టు సంతోషించింది.*

# వినదగునెవ్వరు చెప్పిన

పెయ్యేటి రంగారావు

**కలియుగంలో యోగానికి, యాగానికి, జపానికి, తపానికి సావకాశాలు సన్నగిల్లుతున్నాయి. అందువల్ల మానవులకి తరించడానికి ఏకైక సులభమార్గం రామనామ జపం.**

నిత్యం ఏ పని చేసుకుంటున్నా, రోడ్డు మీద నడిచి వెళ్తున్నా రామనామ జపం చేసుకోవడం చాలా మంచిది.

అడవుల వెంబడి, పర్వతాల వెంబడి తిరిగి ప్రయాస పడినందువల్ల ముక్తి లభించదు. ముందు మనస్సుని నిశ్చలం చేసుకోవాలి. మనసుని జయించిన వాడు ఇహాన్ని పరాన్ని కూడా సాధించగలడు.

జిహ్వాచాపల్యం వల్ల మనసుకి నిలకడ వుండదు. జిహ్వాచాపల్యాన్ని చంపుకోవాలి. అప్పుడు మనసు అదుపులోకి వస్తుంది. అందుకే తరచుగా ఉపవాసం ఉండడం చాలా మంచిది.

ఉన్నంతలో కొంతభాగం దానధర్మాలకి కేటాయించాలి. దానం చేసేటప్పుడు పాత్రాపాత్రతలు చూడడం కూడా అనవసరమే. మన విధి దానం చేయడం. అంతే. అంతవరకే మనం ఆలోచించాలి, ఆచరించాలి. బిచ్చగాడు కుంటివాడా కాదా, అతడికి బిచ్చమెత్తుకునే అవసరం వుందా లేదా - ఇన్ని ఆలోచనలు అనవసరం.

పుట్టుకతో సంక్రమించిన గొప్పతనానికి మూర్ఖులు అహంకరిస్తారు. తనది ఉత్తమమైన బ్రాహ్మణకులం అనో, రజోగుణ ప్రధానమైన క్షత్రియకులమనో, తాను ధనికుల కుటుంబంలో జన్మించినందువల్ల అందరికన్నా ఉత్తముడిననో భ్రమించి అహంకారాన్ని ప్రదర్శించడం మూర్ఖత్వం. మురికి చుట్టూ కీటకాలు ముసురుకున్నట్లు మూర్ఖులు అటువంటి భ్రమను చుట్టుతూ, ఆ భ్రమలోనే బ్రతుకును వ్యర్థం చేసుకుంటారు. అహం అన్ని అనర్థాలకు మూలం. భగవద్గీతలో శ్రీకృష్ణపరమాత్మ బోధించింది కూడా ఇదే.

అన్నం తినేటప్పుడు, ఒకే కుటుంబంలోని సభ్యులైనా ఒకరు ఎక్కువ, మరొకరు తక్కువ తింటారు. ఐనా ఒకరు ఎక్కువ తినేసారని, మరొకరు తక్కువ తిన్నారని ఎవరూ బాధ పడరు కదా! అలాగే ఒక తల్లి బిడ్డలలో, ఆస్తిపాస్తుల విషయంలో ఎక్కువ తక్కువల గురించి ఎందుకు విచారించాలి? ఇచ్చేది, ఇవ్వవలసినది భగవంతుడు. అందిన దానితో అందరూ తృప్తి పడాలి. అత్యాశ పనికిరాదు. మనసు అదుపులో వున్ననాడు ఆశలు కలగవు.

దూరం దగ్గరతనాన్ని, దగ్గరతనం దూరాన్ని కలిగిస్తుంది. ఏ ఇద్దరు వ్యక్తుల మధ్యనైనా ఎప్పుడో ఒకప్పుడు అభిప్రాయభేదాలు వస్తుండడం సహజం. ముఖ్యంగా భార్యాభర్తల మధ్యనైతే ఇది మరీ తప్పనిసరి. ఎందుకంటే ఇద్దరూ వారి వారి దృక్పథాలతో ఆలోచించి, తమ సంసారాన్ని తీర్చి దిద్దాలని ప్రయత్నం చేస్తారు. ఆశయం ఒకటే ఐనా, కార్యాచరాణవిధానం వేరు కావడం వలన పొరపొచ్చాలు వస్తూ వుంటాయి. హాల్లో సోఫా ఎక్కడ పెట్టాలి అన్న చిన్న చిన్న విషయాల దగ్గరనుంచి పెద్ద పెద్ద విషయాల దాకా అభిప్రాయభేదాలు రావచ్చు. అప్పుడే ఒకరి అభిప్రాయాల్ని మరొకరు గౌరవించి, రాజీ పడి సంసారంలో రాగాలు పండించుకోవాలి. జీవితమంటే రాజాలా బ్రతకడం కాదు, రాజీ పడి బ్రతకడం. ఇది ఇంటా బయటా,

పనిచేసే కార్యాలయాలలోను, అన్ని చోట్లా, అన్ని వేళలా వర్తిస్తుంది.

' చంకలో పిల్లనుంచుకుని ఊరంతా వెతికినట్టు ' అన్న సామెత మనం తరచుగా వింటూ, అంటూ, నవ్వుకుంటూ వుంటాము.  కాని మన విషయంలో ఈ సామెత అక్షరాలా వర్తిస్తున్నదనే విషయాన్ని గమనించలేక పోతున్నాం.  పరమాత్మను వెదకడం కోసం అరణ్యాలు, పర్వతాలు పట్టి పోతున్నాం.  కాని ఆ పరమాత్మ మనలోనే వున్నాడని, జీవాత్మకు, పరమాత్మకు భేదం లేదని మనం గ్రహించలేకపోతున్నాం.

ఏదో నాకు తోచిన విషయాలు వ్రాసాను.  విజ్ఞులైన పాఠకులు హంసల మాదిరి క్షీరాన్ని గ్రహించి, నీటిని వదిలి వెయ్యమని కోరుతున్నాను.

❖❖❖❖❖






❖❖❖❖❖




❖❖❖❖❖


Swagath
Biryani House
(02) 8810 6690
http://www.swagath.com.au
46 Station Street
Wentworthville
NSW 2145


Sweet
UTSAV
Sweet UTSAV
When Only The Best Will Do
6/17 Brumby Street, Seven Hills, NSW, 2147 Tel: (02) 8608 7146 Mob: 0450 740 277

# Apex Dental Centre

*Gentle, caring, quality dentistry*



FREE Initial Consultation*

- ✓ General & preventative care
- ✓ Complete family care
- ✓ Cosmetic dentistry
- ✓ Gum disease and bad breath
- ✓ Crowns & Bridges
- ✓ Implants
- ✓ Full and partial dentures

* For non health fund members and no gap for health fund members.

*We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists*

## FOUR CONVENIENT LOCATIONS

| BAULKHAM HILLS | LIVERPOOL | QUAKERS HILL | WENTWORTHVILLE |
|---|---|---|---|
| Suite 110, 10 Century Cct | Suite 4,61 Moore St | 206 Farnham Rd | 31/15-17 Lane St |
| Tel: 8850 4525 | Tel: 9602 7815 | Tel: 9626 5553 | Tel: 98964949 |

CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL

www.apexdentalcentre.com.au

# తెలుగు బడి

# Telugu Badi

## తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu Language School

**We provide:**

- Caring teachers
- Personal attention
- Attractive learning activities
- Outcomes based teaching

**A great opportunity for your child to learn Telugu.**

Enrol in your nearest school today for 2020 starting on Sun, 2-Feb-2020.

**Our Schools:**

Strathfield South PS
Hambledon PS (Quakers Hill)
Darcy Rd PS (Wentworthville)
Eastwood PS
Beaumont Hills PS (Kellyville)

**When:** Every Sunday from 10 am to 12 noon (during school terms)

For details,
Visit: www.sydneytelugu.org
Call: 0402 169 963
Email: school@sydneytelugu.org




తెలుగు అసోసియేషన్ సిడ్నీ

